



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 11 నవంబర్ 2025

పేజీలు 16


# నకిలీ పట్టాలతో నష్టపోతున్న పేద ప్రజలు

## జేబులు నింపుకుంటున్న దళారులు

## సహకరిస్తున్న పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది ?



**ఇళ్ల స్థలాల కొనుగోలు..పట్టాల మార్పుల్లో నకిలీ పట్టాలు ఏవో.. అసలు పట్టాలు ఏవో తెలియక... అమాయక పేద ప్రజలు దళారుల మాయమాటలు నమ్మి తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లా కేంద్రమైన అనంతపురము అర్బన్, రూరల్ పరిధిలో కొడిమి, అక్కంపల్లి, కురుగుంట, చిన్నంపల్లి, రాచనుపల్లి, సాములదొడ్డి, నారాయణపురము, ఉప్పరపల్లి పంచాయతీల పరిధిలో గత పది సంవత్సరాలల్లో అనేక నూతన కాలనీలు ఏర్పాడ్డాయి.ఇందులో వంకఫోరం, ప్రభుత్వ భూమి, పెండింగ్ భూములు,నివాసయోగ్యం లేని భూముల్లో పేద ప్రజలతో కొందరు కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు గుడిసెలు వేయించారు.**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్**

ప్రస్తుతం ఆయా కాలనీల్లో షెడ్లు వేసుకుని కాపురాలు ఉంటూ.. నివాసముంటున్నారు. ఈ కాలనీల్లో అత్యధికంగా జిల్లాలోని వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారే. ఇందులో చదువులేని..కూలీ పనులు చేసుకునే అత్యధికంగా ఉన్నవారే. ఇలాంటి పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరా తీసుకుని కొందరు కుల సంఘాలు, కొందరు రాజకీయ పార్టీల ముసుగులో అనేక మంది దళారుల అవతారమెత్తి.. ఇళ్ల పట్టాలిస్తామని.. లక్షలాది రూపాయిలు వసూలు చేసుకున్నారు.

మిగతా 2లో



# స్కానింగ్ కేంద్రాలపై నిఘా ఉంచండి

**కలెక్టర్ ఓ ఆనంద్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఆధ్వర్యంలో పిసి, పి యన్ డి టి ఆక్ట్ అమలుపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రీయేట్ అథారిటీ కమిటీ మీటింగ్ జరిగినది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 185 స్కానింగ్ సెంటర్ పనిచేస్తున్నాయని ఈ కేంద్రాలలో చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ చర్యలు కు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ మరియు స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో స్కానింగ్ కేంద్రాలపై నిరంతర గట్టినిగా ఉంచాలని ఆదేశించారు అదేవిధంగా డిసెంబర్ నెలాఖరులోగా అన్ని స్కానింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపాలను గుర్తించి నిబంధనలు ఉల్లంఘించిన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పని చేస్తున్న సహాయ పునరుత్పత్తి కేంద్రాల పని తీరు పై సమీక్ష చేశారు. జిల్లా లో ఆడపిల్లలు ప్రాముఖ్యత వారి చదువు, సాధికారతపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు

మిగతా 2లో



# పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణం లోని కృష్ణాపురం రోడ్డు నందు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రజలను పలకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో పారిశుధ్యం డేంజర్ బెల్స్..





**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

**కనీస ప్రమాణాలను మరిచిన వైనం**

**పర్యవేక్షించని అధికారులు....**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుధ్యం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. అధికారుల పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేయ డంతో పరిస్థితి మరింత దిగజారిపోయిందని తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నా..**

అధికారులలో ఏమాత్రం చలనం లేకపోవడంతో పేద ప్రజల ప్రాణాలతో వారు చెలగాటం ఆడుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రధానంగా వైద్యం తరువాత అత్యంత ప్రాధాన్యత కలిగించాల్సిన అంశం పారిశుధ్యం.. దానిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అవసరం లేకపోయినా అధికారులను నియమించి వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించమని సూచనలు చేసింది. కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు

మిగతా 3లో

**నేడు పెనుగొండ, హిందూపూర్ పారిశ్రామిక వాడలలో**

# పరిశ్రమలకు భూమి పూజ

**కలెక్టర్ శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** 30వ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు - 2025 లో భాగంగా నేడు పెనుగొండ, హిందూపూర్ పారిశ్రామిక వాడలలో పరిశ్రమలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుచే వర్చువల్ గా భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నేటి ఉదయం 10.30 గంటలకు ప్రకాశం జిల్లా కనిగిరిలో 30వ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు - 2025 ప్రోగ్రాం ప్రారంభించటం జరుగుతుందని, ఈ సందర్భంగా అక్కడి నుండి వర్చువల్ గా అనేక నూతన పరిశ్రమలకు సంబందించి భూమి పూజ మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజక వర్గంలోని అమ్మవారి పల్లి పారిశ్రామిక వాడలో పిహెచ్ఏ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నందు మరియు హిందూపూర్ నియోజగవర్గంలోని తూమకుంట పారిశ్రామిక వాడలోని హెచ్.టి.ఎల్ మెటల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల యందు భూమి పూజ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. పెనుకొండ నియోజకవర్గ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని

మిగతా 3లో

## స్కానింగ్ కేంద్రాలపై నిఘా ఉంచండి

▸▸ మొదటి పేజీ తరువాయి

చేపట్టాలని ఆరోగ్య శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇ బి దేవి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి , మహబూబ్ బాషా డిఎస్పి శంషాద్ బేగం స్త్రీ వైద్య నిపుణులు, స్వచంద సంస్థ ప్రతి నిధులు డాక్టర్ దుర్గేశ్ అర్తిటి, భానుజా రెడ్స్, నాగరాజు డెమో ,మరియు డెమో విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేటస్ కో లేని గుడిసెలకు విద్యుత్ సౌకర్యం ఇవ్వద్దు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 198–4లోని 12 ఎకరాల భూమిలో.. ఇందులో తాము వేసిన గుడిసెలకు కోర్టుకు వెళ్లి స్టేటస్ కో తెచ్చుకున్నామని.. అయితే కొందరు స్టేటస్ కో లేని గుడిసెలకు విద్యుత్ సౌకర్యం ఇవ్వద్దని.. రాధిక అనే మహిళ.. దళిత సంఘాల నాయకులు కే పి నారాయణస్వామి, చిన్న పెద్దన్నలు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళ రాధిక మాట్లాడుతూ ఉప్పరపల్లిలో స్టేటస్ కో లేని గుడిసెలకు వెంకటేష్ గౌడ్ అనే వ్యక్తి పేదల నుంచి ఇళ్ల స్థలాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందిస్తున్నారని, దీనిపై స్పందించి స్టేటస్ కో లేని గుడిసెలకు విద్యుత్ సౌకర్యం ఇవ్వద్దని వారు అసిస్టెంట్ కలెక్టర్ ను కోరారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతరం నగర శివారులోని శ్రీ వాణి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రత్యేక శిబిరం సోమవారం అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి గ్రామంలో మొదటి రోజు ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు.. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను.. శుభ్రంగా ఉంచుకోవాలని... అపరిశుభ్రత వల్ల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 పిఓ బాలచంద్ర , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధాన్యపు పరికరాలను తనిఖీ చేసిన తూనికల అధికారులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు తూనికల కొలతల అధికారి శంకరయ్య మండల లోని 39 ప్రభుత్వ చౌక ధాన్యపుకు గాను 37 చౌక ధాన్యపుకు సంబంధించిన ఎలక్ట్రికల్ వెయిట్ మిషన్లను తనిఖీ చేసి ముద్రలు వేయడం జరిగిందని తెలిపారు. అలాగే నిత్యవసరపు సరుకుల పంపిణీలో అవకతవకలు జరగకుండా తనిఖీ లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహమ్మద్, సంశీర్, ప్రకాష్, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు తన ఇబ్బందులను వెళ్లబుచ్చిన

### నెలగొండ గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం నెలగొండ గ్రామ సర్పంచ్ గా తను పడుతున్న ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమస్యలను గుంతకల్లు మండల ప్రజా పరిషత్ ఆఫీసు నందు జరిగిన సర్వసభ సమావేశంలో తన పట్ల అధికారులు ప్రవర్తించిన తీరుకు నిరసనగా చేసినటువంటి కార్యక్రమాలను, గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను, కలెక్టర్ ఓ ఆనంద్ దృష్టికి నెలగొండ గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ తీసుకువెళ్లి వివరించడం జరిగింది. సమస్యలన్నిటిని విన్న కలెక్టర్ ఓ ఆనంద్ అక్కడే ఉన్నటువంటి జిల్లా పంచాయతీరాజ్ అధికారి ప్రభాకర్ నాయుడుని పిలిచి ఏంటిది, ఏం జరుగుతుంది అక్కడ, నెలగొండ గ్రామంలో పనిచేస్తున్నటువంటి పంచాయతీ కార్యదర్శికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వండని, మరోసారి ఈ సమస్య రిపీట్ అయితే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. వీలైనంత త్వరగా మీ సమస్య పరిష్కరించే బాధ్యత నాదని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ హామీ ఇచ్చారు.

## నకిలీ పట్టాలతో నష్టపోతున్న పేద ప్రజలు

▸▸ మొదటి పేజీ తరువాయి

వసూలు చేసిన మొత్తంలో తమకు సహకరించే కొందరి రెవిన్యూ అధికారులు, కిందిస్థాయి ఉద్యోగులతో పట్టాకు ఒక రేటు మాట్లాడుకుని...ఆ మొత్తాన్ని అందచేసి.. ప్రజలకు పట్టాలు ఇప్పించారు. మరికొందరైతే నకిలీ .సంతకాలు, సీళ్లను ఫోర్జరీ చేసి నకిలీ పట్టాలనే సృష్టించి..పేదల నుంచి లక్షలాది రూపాయిలు వసూలు చేసుకుని జేబులు నింపుకున్నారు.ఇళ్ల పట్టాలైతే ఇప్పించారు కాని..రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయలేదు..ఇలా ఇళ్ల పట్టాలు..నకిలీవో... అసలు ఒరిజినల్ ఏవో తెలియక చదువురాక అమాయక పేద ప్రజలు మోసపోయారు.

### వేలల్లో పుట్టుకొస్తున్న నకిలీ పట్టాలు..

అనంతపురము అర్బన్, రూరల్ మండల పరిధిలోని కురుగుంట, రుద్రంపేట పంచాయతీ, ఉప్పరపల్లి, కొడిమి, రాచానుపల్లి, నారాయణపురముతో పాటు ఇతర పంచాయతీల పరిధిలోని అనేక కాలనీలకు వేల నకిలీ పట్టాలు చలామణి అవుతున్నాయి. విశేషమేమిటంటే ఇక్కడ గతంలో పనిసిన తహశీల్దార్లు, ఇన్‌చార్జ్ తహశీల్దార్ల పేరిట నేటికి పట్టాలు పుట్టుకొస్తున్నాయంటే.. ఎన్ని మోసాలు జరిగాయో.. ఏంత పేద అమాయక నష్టపోయారో అర్థమవుతుంది. ఇందుకు తహశీల్దార్ కార్యాలయాల్లో పనిచేసే కొందరు రెవిన్యూ అధికారులు, సిబ్బంది వేల రూపాయిలు డబ్బులు తీసుకుని పాత సంవత్సరం, తేదీల్లో మంజూరు చేస్తున్నట్లు అక్రమాలకు సహకరిస్తున్నట్లు సమాచారం..ఇది ఇలా ఉంటే నగర శివారుల్లోని అనేక కాలనీల్లో పేదలు నివాసముంటున్న ఇళ్లకు..ఎలాంటి రికార్డులు లేవని..నకిలీ పట్టాలు ఇచ్చారని...రికార్డుల్లో పేర్లు లేవని... ఇటీవల కాలంలో కొందరు పలుకబడి ఉన్న వ్యక్తులు, రాజకీయ, సంఘాల ముసుగులో కొందరు ఆ పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ..ఆ ఇళ్ల స్థలాలను ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను కొందరు ప్రజలే తీసుకెళ్లి తహశీల్దార్ కార్యాలయాల్లో రెవిన్యూ అధికారులను అడిగితే...ఈ ఇళ్ల పట్టాలు నకిలీవని.. రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయలేదని.. చెబుతుండటంతో ఆ ప్రజలు అవాక్కు అవుతూ.. లక్షల రూపాయిలు పెట్టి..తాము తీవ్రంగా మోసపోయాయమని నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఇప్పుడు ఏమి చేయాలని అధికారులను అడిగితే..నకిలీ పట్టాలను తీసుకెళ్ళి..పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని సమాధానమిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇలా అన్ని విధాలా పేద ప్రజలు ఇళ్ల స్థలాల పేరుతో గుడిసెలు వేసుకోవడం నుంచి..ఇళ్ల పట్టాలు మంజూరు వరకు అన్ని విధాలా దళారుల ముసుగుల్లో వేల రూపాయిలు నుంచి లక్షల రూపాయిల వరకు నష్టపోతూ..మోసపోతూ ఉన్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న దళారులపై కఠింగా చర్యలు తీసుకుని.. మోసపోకుండా అమాయక ప్రజలకు అవగాహన కల్పించేలా జిల్లా ఉన్నతాధికారులు, రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## 30లోగా నూతన గృహాలకు దరఖాస్తు చేసుకోండి

### హౌసింగ్ ఏఈ మారుతి ప్రసాద్



కుందుర్పి, మేజర్ న్యూస్ : నూతన గృహాల కోసం అర్హులైన లబ్దిదారులు నవంబర్ 30లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల హౌసింగ్ ఏఈ మారుతీప్రసాద్ తెలిపారు. మండలంలో అర్హులైన లబ్దిదారులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో నూతన ఇంటికోసం దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. సొంత స్థలం కలిగిన లబ్దిదారులు భార్య, భర్తల ఆధార్ కార్డ్ లు రేషన్ కార్డ్, స్థల ధ్రువీకరణ పత్రము, ఉపాధిహామీ జాబ్ కార్డ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జాబ్ కార్డుకు లింక్ అయినా బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు అందించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## నగరపాలక సంస్థ గ్రీవెన్స్ కు 13 అర్జీలు



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్లు 13 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ ఉపకమిషనర్ పావని ఎస్ఈ రాజశేఖర్ తెలిపారు.

## పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎస్సై లోకేష్

కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం నూతిమడుగు గ్రామ శివార్లలో వంక ప్రాంతంలో పేకాట స్థావరం పై తన సిబ్బందితో మూకుమ్మడిగా దాడులు చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ లోకేష్ సోమవారం మీడియాకు తెలిపారు. పేకాట స్థావరంలో ఏడుగురు కలసి జూదం



ఆడుతున్నట్లు రాబడిన సమాచారం మేరకు, వ్యూహం ప్రకారం దాడులు చేపట్టగా, అందులో ఐదు మంది ముద్దాయి లను పట్టుకుని, 8500రూపాయల నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామని ఆయన తెలియజేశారు. ఇద్దరు పరారీలో ఉన్నారని ఆయన తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులు జరిపామని ఆయన అన్నారు. రిమాండు నిమిత్తం ముద్దాయిలను కళ్యాణదుర్గం కోర్టుకు తరలించామన్నారు. మండల వ్యాప్తంగా ఎక్కడైనా సరే పేకాట, మట్కా, బెట్టింగ్ తదితర ఆటలు ఆడినా, ఆటకు ఎవరైనా ప్రోత్సహించినా సరే 9490108374 అనే నెంబర్ కు సమాచారం చేరవేస్తే, చేరవేసిన గంట వ్యవధిలో అక్కడికి చేరుకుని, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు తాను కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా మండల ప్రజలకు తెలియజేశారు.

## సంజీవయ్య విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి..



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య విగ్రహ ఏర్పాటుకు కేటాయించాలని సుగమంచి శ్రీనివాసులు సోమవారం మున్సిపల్ గ్రీవెన్స్‌లో వినతిపత్రం సమర్పించారు. అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో ని ఏదైనా ప్రధాన కూడలిలో స్థలం కేటాయిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఇన్ చార్జ్ చైర్మన్ హరిజన పూజారి తిమ్మప్ప

### ఘనంగా సన్మానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ ఇన్ చార్జ్ చైర్మన్ హరిజన పూజారి తిమ్మప్ప బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం టీడీపీ మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకుడు, శామీర్, పట్టణ కార్యదర్శి ఒంటిమిద్ది తలారి సత్తి, సింగల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, ముదిగల్లు మంజునాథ్ రెడ్డి, ఉటంకి రామాంజినేయులు, మాజీ సర్పంచ్ చిక్కన్న, కొత్తూరు మాజీ సర్పంచ్ గోవిందు, ఐదుకల్లు మాజీ సర్పంచ్ రామాంజినేయులు, బాల సోము, ముదిగల్లు మంజునాథ్, మాజీ కన్వీనర్ వెంకటేశులు,మాజీ ఎంపిటిసి కోడిపల్లి రామాంజినేయులు, మాజీ అక్కమ్మ దేవస్థానం చైర్మన్ గొర్ల గోవిందు, మునీర్, అన్వర్ లతో కలిసి ఘనంగా సన్మానించారు. ఒక దళిత నాయకుడికి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారు గుర్తించి పూజారి తిమ్మప్ప ను ఇన్ చార్జ్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ గా అందరికి అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన మా ప్రభుత్వం పెద్దలకు మరీ ముఖ్యంగా మా నాయకుడు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పార్టీ శ్రేణులు దుశ్శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బోరంపల్లి టీడీపీ నాయకులు రంగప్ప, మల్లికార్జున రామాంజినేయులు, గోళ్ల రాము, ఎర్రిస్వామి, సురేష్, పాలవాయి సుధాకర్ లు పాల్గొన్నారు.

## పరిపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టిన కృష్ణా నాయక్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు పరిపాలన అధికారిగా కృష్ణ నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఉరవకొండ ఎంపీడీవో కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ పదోన్నతిపై బెలుగుప్ప ఎంపీడీవో కార్యాలయముకు పరిపాలన అధికారిగా రావడం జరిగిందని, కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు బి. యాలేరు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎ.రేణుకమ్మ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. మొదటి రోజు ప్రాథమిక పాఠశాల ఆవరణంలో వాలంటీర్లు పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎర్రిస్వామి, పంచాయతీ కార్యదర్శి మురళి,హెచ్.ఎం.చెన్నారెడ్డి. పి.ఓలు జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి,అధ్యాపకులు ,వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్ లో ఉద్యోగం పేరుతో రూ.7 లక్షల మోసం!!

**ఇంజనీరింగ్ చదివిన యువతికి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి డబ్బు దోపిడి!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం 3వ టౌన్ పోలీసుల విచారణ, మోసగాడు డబ్బు తిరిగి ఇస్తానని ఒప్పుకొని. ఇంతవరకు ఇవ్వకపోవడంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధిత, మహిళ!! ఉద్యోగం పేరుతో మహిళను మోసం చేసిన ఘటన అనంతపురం నగరంలో వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గతం లోఅనంతపురం 3వ టౌన్ పోలీసులు విచారణ చేపట్టి వివరాలు సేకరించారు. అనంతపురం టౌన్ 5వ రోడ్డులో నివాసం ఉంటున్న కె.ముని లక్ష్మి (42) అనే గృహిణి తన కుమార్తె భవిష్యత్తు కోసం తీవ్రంగా కృషి చేస్తూ ఉండేది. ఆమె కుమార్తె ఇంజనీరింగ్ పూర్తిచేసి ప్రస్తుతం ఖాళీగా ఉండగా, వారి ఇంటి సమీపంలో నివసించే అనిల్ కుమార్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తాను అనంతపురం విమానాశ్రయంలో ఉద్యోగం చేస్తున్నానని చెప్పి, యువతికి అదే విభాగంలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఈ నమ్మకంతో ముని లక్ష్మి పలు దఫాలుగా మొత్తంగా రూ.7,లక్షలు, ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొంది. కానీ నెలలు గడిచినా ఉద్యోగం రాకపోవడంతో అనుమానం వచ్చిన బాధితురాలు,



అనిల్ కుమార్‌ను డబ్బు తిరిగి ఇవ్వమని అడిగినప్పటికీ అతను తప్పించుకుంటూ ఉన్నాడని తెలిపారు. తద్వారా బాధితురాలు పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ ద్వారా 04.08.2025న అధికారికంగా ఫిర్యాదు చేసింది. అనంతపురం 3వ టౌన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది విచారణకు ఇద్దరినీ పిలిపిం చారు. విచారణ సందర్భంగా అనిల్ కుమార్ తన తప్పును అంగీకరించి, మూడు నెలల్లో మొత్తం మొత్తాన్ని తిరిగి చెల్లిస్తానని ఒప్పుకున్నాడు. ఫిర్యాదుదారు కూడా దీనికి సమ్మతించడంతో కేసుపై తాత్కాలికంగా చర్యలు నిలిపివేశారు. ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితురాలు జిల్లా ఎస్పీని కలిసి తన ఆవేదన వ్యక్తం చేసింది తన భర్త హార్ట్ స్ట్రోక్ తో బాధపడుతున్నాడని ఉద్యోగం పేరుతో మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని తన డబ్బు ఇప్పించాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అనంతపురం పోలీసు అధికారులు తెలిపారు. "ఉద్యోగం, లోన్, లేదా స్కీమ్ పేరుతో ఎవరు డబ్బు అడిగినా వెంటనే పోలీసులను సంప్రదించండి, మోసగాళ్లకు అవకాశం ఇవ్వకండి." అని హెచ్చరించారు.

## నాగలాపురంలో కనకదాసు జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలుగు యువత మండల అధ్యక్షుడు గోవింద్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని నాగలాపురం గ్రామంలో కనకదాసు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామంలో ఉండే తెదేపా నాయకులు గోవింద్, కనకదాసు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గోవింద్ మాట్లాడుతూ.. కనకదాసు జయంతి వేడుకలు నిర్వహించుకోవడం కురువ సోదరు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గ్రామంలో కనకదాసు ప్రతిమను ట్రాక్టర్లో పెట్టి ఊరేగించారు..ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ ఎంపిటిసి గుండ్లపల్లి వెంకటేశులు, తిమ్మయ్య, స్టోర్ డీలర్ శీనా, కే లింగారెడ్డి, అంగడి రాజశేఖర్, కే శ్రీకాంత్, కే ఉమాపతి, ఎర్రప్ప గారి వెంకటేష్, తలారి వెంకటేష్, హెచ్ వన్నూరు స్వామి, తదితరులు కూరవలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# గుండెపోటుతో రిటైర్డ్ ఎస్పీ మృతి

**నివాళులర్పించిన టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, మండల టిడిపి నాయకులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన డి షేక్షావలి(66) రిటైర్డ్ ఎస్పీ గుండెపోటుతో మృతి చెందారు. మృతి చెందిన రిటైర్డ్ అధికారి టిడిపి పార్టీలో చురుకుగా పాల్గొనే వారిని, బీసీ సంఘాల రాష్ట్ర డైరెక్టర్, దూదేకుల సంఘం నాయకులుగా పార్టీలో పని చేశారని, కావున టిడిపి రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, చమన్ కుమారుడు ఉమర్ ముక్తర్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, మండల నాయకులు, గ్రామ నాయకులు మృతుని భౌతికాయంపై టిడిపి జెండాను కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మృతుని భార్య ఆశాబి కుమారుడు వజీద్ కూతురు అర్షలను ఓదార్చి మీ కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా అధిక సంఖ్యలో వచ్చి నివాళులర్పించారు. గ్రామానికి మృతుడు ప్రభుత్వ వైద్యశాలకు రెండు ఎకరములు అలాగే సత్యసాయి మందిరానికి 20 సెంట్లు స్థలం ఇవ్వడం జరిగిందని, గ్రామంలో ఉన్న రంగనాథ స్వామికి రథం తయారు చేసేందుకు ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారని కానీ అంతలోనే గుండెపోటుతో మృతి చెందడం బాధగా ఉందని గ్రామ ప్రజలు తెలిపారు.

## నూతన రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ ఆర్ఎంఎస్ షఫీ ఉల్లా కు ఘన సన్మానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో ఎన్నికైన రాష్ట్ర మైనార్టీ కమిషన్ డైరెక్టర్ గా నియమితులైన ఆర్ఎంఎస్ షఫీ ఉల్లాను సన్మానించిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజన్నప్ప, పట్టణ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు అమర్నాథ్, మైనార్టీ నాయకులు ముబారక్ భాష ఘనంగా దుశ్శాలవా పూలమాలతో సన్మానించారు. నూతన మైనార్టీ డైరెక్టర్ గా నియమితులైన ఆర్ఎంఎస్ షఫీ ఉల్లా ఎమ్మెల్యే బాలకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపిన అధికారులు



నార్పల మేజర్ న్యూస్ : పంచాయతీ కార్మికులు తమ డిమాండ్లను తీర్చాలని కోరుతూ గురువారం (06.11.25) నుంచి సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. సోమవారం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో, పంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్మికులకు మధ్య జరిగిన చర్చలు సఫలం అవ్వడంతో సమ్మెను విరమిస్తున్నట్లు పంచాయతీ కార్మికులు తెలిపారు. తాము కోరుకున్నట్లు పంచాయతీ కార్మికులు మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వర్కర్లకు ప్రతీ నెల శానిటేషన్ మెటీరియల్ ఇవ్వాలని, కార్మికులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లకు అధికారులు అంగీకరించడంతో సమ్మెను విరమించారు. శిబిరం వద్దకు వచ్చి ఎంపీడీవో మరియు పాలకవర్గం సమ్మెను విరిపింప చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ మన్నీలా సుప్రియ, ఉప సర్పంచ్ గవ్వల శ్రీరాములు, ఎంపీడీవో మమతా దేవి, పంచాయతీ కార్యదర్శి గట్టు శ్యామల, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మనిర్భర్ భారత్ ఇంటింటా ప్రచారం

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేర ఇంటింటా ఆత్మ నిర్భార్ భారత్ కార్యక్రమాన్ని యాడికి మండల అధ్యక్షులు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగం అంకాల రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, శేషానందరెడ్డి, చెన్న రంగనాయకులు, గునిశెట్టి సంజీవ రాయుడు రాగా పివి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం స్వదేశీ వస్తువులు వినియోగించి చేతి వృత్తుల వారిని ప్రోత్సహించాలని మన దేశంలో తయారైనటువంటి వస్తూనే వినియోగించి మన ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచాలని ఈ దేశ అభివృద్ధి ప్రతి పౌరుడు తోడ్పడాలని తెలిపారు. అంకల్ రెడ్డి మాట్లాడుతూ ఈ వికసిత్ భారత్ సంకల్పంతో అభివృద్ధి పతి పౌరుడు అభివృద్ధితో సౌభాగ్యం కావాలని పిలుపు ఇవ్వడం జరిగింది ఆత్మని బార్ భారత్ అభియాన్ లో భాగంగా మన దేశంలో ఉత్పత్తులను వినియోగిస్తూ స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడానికి ప్రతి ఇంటింటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ షాపులు అలాగే ఇళ్లకు పెల్లి స్టిక్కర్ అతికించి వాళ్ళకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మురళీకృష్ణ, గుండా కృపాకర్, పొట్టి గంగాధర్, చింత చౌదయ్య, పందు లక్ష్మీదేవి, డి రంగస్వామి, జక్కా రామయ్య, శ్రీనివాసు రెడ్డి, అజయ్ కుమార్ కుమార్ రెడ్డి, గద్దం రాజేష్, రమేష్ వెంకటరామిరెడ్డి, కంబగిరి రాముడు, తిరుమలరెడ్డి, జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెనుగొండ, హిందూపూర్ పారిశ్రామిక వాడలలో పరిశ్రమలకు భూమి పూజ

›› మొదటి పేజీ తరువాయి

సత్య ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ,హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి. కే పార్థ సారధి, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆసుపత్రిలో పారిశుద్ధ్యం డేంజర్ బెల్స్

›› మొదటి పేజీ తరువాయి

తొత్తులుగా ఇక్కడి అధికారులు వ్యవహరిస్తూ వారు తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా పారిశుద్ధ్యం వ్యవహారంలో డస్ట్ బిల్ ఏర్పాటు చేసిన తర్వాత వాటిలో తప్పనిసరిగా కవర్ అందుబాటులో ఉంచాలి. కానీ ఇక్కడ అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ఆయా వార్డులలో కేవలం డస్ట్ బీన్ లను ఏర్పాటు చేసి వాటిలో కవర్ ఉంచకపోవడంతో అవి తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతున్నాయని విమర్శిస్తు న్నారు. అదేవిధంగా ఆయా వార్డులలో ఏర్పాటుచేసిన చెత్త బుట్టలలో ఎప్పటి కప్పుడు చెత్తను తీసుకెళ్లకపోవడం ద్వారా వార్డులలో తీవ్రమైన దుర్వాసన వస్తుందని విమర్శిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు తమ కార్యాలయాలను వదలకుండా ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారంపై కనీసం నోరు కూడా మెదపలేని దౌర్భాగ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు సంబంధించి సదరు కాంట్రాక్టర్ వారికి భారీ మొత్తంలో డబ్బులు అందించాడని కార్మికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇందుకోసమే తమపై జరుగుతున్న అనేక అంశాలను వారు పరికనులోకి తీసుకోకుండా తమను ఇబ్బందులకు గురిచేసిన నోరు మెదపడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ బాధ పట్టించుకునే వారు లేరని తాము ఆసుపత్రిని నమ్ముకుని పదేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నామని కోవిడ్ వంటి డేంజర్ సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించామని ఇక్కడి అధికారులకు కనీస కనికరం లేకుండా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. అధికారులలో చలనం లేకపోవడం వారి ఇష్టానుసారమైన వ్యవహారంతో ఆసుపత్రి పూర్తిగా దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజారింది అంటూ విమర్శిస్తున్నారు.

## నకిలీ మద్యం విక్రయాలు జరిపితే దుకాణాల లైసెన్సులు రద్దు

**ఉరవకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్కడా నకిలీ మద్యం విక్రయాలు జరగకుండా వినియోగదారులు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను వినియోగించుకునేలా గట్టి చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి నాగమద్దయ్య సూచించారు. సోమవారం ఆయన అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎం శ్రీరామ్ తో కలిసి ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్సైజ్ నేరాల పై సమీక్షించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మద్యం దుకాణాల్లో మద్యం విక్రయాలు పూర్తిగా ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ద్వారా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మద్యం కొనుగోలుదారులకు అవగాహన కల్పించాలని, ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేసుకుని యాప్ లోని కన్స్యూమర్ ఫీచర్ ద్వారా వినియోగదారులు తాము కొన్న మద్యం బాటిల్లపై ఉండే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి స్వయంగా మద్యం బాటిల్ ప్రమాణాలను నిర్ధారణ చేసుకునేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో మద్యం బెల్ట్ దుకాణాలను పూర్తిగా నియంత్రించాలని, కర్ణాటక మద్యం అక్రమ రవాణాను కట్టడి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, ఎస్సై వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి రెవెన్యూ గ్రామసభలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రీ సర్వే అయిన ఎర్రగుడి, గుండ్లపల్లి, కోనంపల్లి గ్రామాలలో మంగళవారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ అనిల్ కుమార్ రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మంగళ వారం మూడు గ్రామాలలోనూ, అలాగే బుధవారం గంగవరం గ్రామంలోని రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ఈ రీ సర్వేలో రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే మాకు తెలిపినచో వారి సమస్యలకు తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని కావున రైతులు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రంలో చిన్నారికి ఎలక్ట్రికల్ మోటార్ వీల్ చైర్ పంపిణీ



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారులకు ఉపకరణాలు అందించడంలో భాగంగా హిందూపురంలో ఉన్నటువంటి ఎలక్ట్రో ఇంగ్లీష్ కాలేజీలో జూనియర్ ఇంటర్ చదువుతున్న దివ్యాంగ (అశ్విన్ ) అబ్బాయికి జిల్లా కలెక్టర్ వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ హాజరై, ఆ దివ్యాంగ అబ్బాయికి మోటార్ వీల్ చైర్ ను మునిసిపల్ చైర్ పర్సన్ చేతుల మీదుగా 50 వేల రూపాయల విలువ చేసే ఎలక్ట్రికల్ మోటార్ వీల్ చైర్ ఆ చిన్నారికి అందజేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇంకనూ అవసరమైన మోటార్ వీల్ చైర్లు తెప్పిస్తామని, కూటమి ప్రభుత్వంలో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. వీల్ చైర్ పొందిన విద్యార్థితోపాటు తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగప్ప, భవిత కేంద్రం పర్మినెంట్ డోనర్ బైసాని రాంప్రసాద్, దుర్గాబాయి దేశ్ముఖ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణ, భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు లలిత, నందిని చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నూర్ బాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్ ప్రమాణ స్వీకారం..

### అనంత నుండి భారీగా తరలిన జనసేన నాయకులు మెగా అభిమానులు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా విజయవాడ అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్ లో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంత నుండి జనసేన నాయకులు, మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలి వెళ్లారు. నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగూర్ మీరా డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్ మాట్లాడుతూ.. తన పై ప్రగాఢ విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమ అధినేత జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సమర్థవంతంగా పనిచేస్తానన్నారు. తనకు ఈ పదివి వచ్చేందుకు ఎంతో సహకారం అందించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వరుణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ జనసేన బలోపేతానికి నూతనోత్సాహంతో పునరంకితమవుతానని హుస్సేన్ ఉద్ఘాటించారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు బాబూరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళి, జనసేన పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శి అంగడి వెంకట చలపతి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాయగూర్ల లక్ష్మి ప్రసాద్, జగదీశ్, చంద్రమౌళి, నగర జనసేన పార్టీ కార్యదర్శి సిద్దు, శేషాద్రి, సంపత్ సాగర్, రవిశేఖర్, ఖాసీం, భార్గవ్, జగన్, షర్ఫోజ్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల్లో భాగంగా సత్య సాయి సేవా సంస్థ జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉరవకొండ డిగ్రీ కళాశాల విద్యార్థినులు తమ ప్రతిభ చాటి బహుమతులు అందుకోవడం అభినందనీయమని ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఆదినారాయణ హర్షం వ్యక్తం చేశారు. వ్యాసరచన పోటీల్లో బహుమతులు అందుకున్న విద్యార్థినులను ప్రిన్సిపల్ డి. ఆదినారాయణ అధ్యాపకులతో కలిసి సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీ భగవాన్ సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా సత్యసాయి సేవా సంస్థ జిల్లా స్థాయిలో తెలుగు, ఆంగ్ల మాధ్యమ వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వితీయ బిఎస్సి కంప్యూటర్ సైన్స్ చదివే టి మహేశ్వరి తెలుగులో ద్వితీయ బహుమతి అందుకున్నట్లు తెలిపారు. ఆంగ్లంలో కెమిస్ట్రీ తృతీయ బిఎస్సి చదివే వి కవిత తృతీయ బహుమతిని దక్కించుకున్నట్లు తెలిపారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అనంతపురం సత్యసాయి సేవా మందిరంలో సాయి ప్రతినిధులు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు అందుకున్న విద్యార్థినులు టి. మహేశ్వరి, వి. కవితలు ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ, వైస్ ప్రిన్సిపల్ టిఎన్ మస్తానప్ప అధ్యాపకులు డాక్టర్ జి. అయ్యన్న, డాక్టర్ బి. వెంకటరాముడు, డాక్టర్ జె. కృష్ణవేణి, ఎం. పరమేష్ ఇతర అధ్యాపకులతో అభినందించారు. ఇలాంటి పోటీల్లో కళాశాలకు పేరు తెచ్చి పెట్టాలని ఆకాంక్షించారు.

# నూతన మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పూజారి తిమ్మప్ప

### ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు రుణపడి ఉంటాం

### దళితులకు పెద్దపీట వేస్తున్న తెలుగుదేశం పార్టీ నూతన చైర్మన్ తిమ్మప్ప



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణం మున్సిపల్ నూతన చైర్మన్ గా పూజారి తిమ్మప్ప బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ తిమ్మప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ దళితులకు పెద్దపీట వేస్తుందని, ఎమ్మెల్యే సురేంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటానని నూతన చైర్మన్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే సురేంద్రబాబు సహకారంతో నాకు మున్సిపల్ చైర్మన్ ఇన్చార్జిగా పదవి బాధ్యతలు స్వీకరించారన్నారు. గత మున్సిపల్ చైర్మన్ తలారి రాజు కనీసం ప్రజలకు, తాగునీరు పారిశుద్ధ వీధిలైట్లు ఏర్పాటు కూడా చెయ్యని దుస్థితి కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఏర్పడిందని గత చైర్మన్ పై నూతన చైర్మన్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిందలు వేయడం మానుకొని, గత చైర్మన్ ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు అందుబాటులో లేకపోవడంతో తనపై వేటు పడిందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు, పట్టణ అభివృద్ధి కొరకు, శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తానని నూతన మున్సిపల్ చైర్మన్ పూజారి తిమ్మప్ప పేర్కొన్నారు. అనంతరం అధికారికంగా మున్సిపల్ చైర్మన్ ఉత్తర్వులను కమిషనర్ అందజేశారు. అనంతరం నూతన చైర్మన్ కు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజలు అధికారులు పెద్ద సంఖ్యలో నూతన చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తోందని మాజీ ఎంపీపీ కె జె కుల్లాయప్ప, తెదేపా నాయకులు చిరంజీవి తెలిపారు. మండలంలోని బూదగవి గ్రామంలో మంజూరైన రహదారి నిర్మాణ పనులకు తెదేపా నాయకులు సోమవారం భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కెజె కుల్లాయప్ప, నాయకులు చిరంజీవి మాట్లాడుతూ ఆర్థిక మంత్రి కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కృషితో గ్రామ శివారు నుంచి సూర్యనారాయణ స్వామి దేవాలయం వరకు రహదారి ఏర్పాటుకు రూ.38లక్షల జడ్పీ నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. తెదేపా నాయకులు గ్రామస్తుల తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి రాము స్వామి, నాగేంద్ర, రామస్వామి, భీమన్న, సుంకన్న, చక్రి, అఖిల్, రామాంజనేయులు, లాలూ స్వామి పాల్గొన్నారు.

## అధైర్యపడకండి అండగా ఉంటాం

### - అధికారం శాశ్వతం కాదు - బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీ భరోసా



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అధైర్య పడకండి అండగా ఉంటాం అధికారం శాశ్వతం కాదంటూ మాజీ ఎంపీ తలారి రంగయ్య జంబగుంపలలో పేర్కొన్నారు. మాజీ ఎంపీ వైసీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మండలం సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని జంబగుంపల గ్రామంలో రాస్తా వివాదంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పలువురు అధికారులతో ఇబ్బందులు పాలైన గొల్లఎర్రమల్లప్ప, గొల్ల దొడ్డయ్య, తలారి రామాంజనేయులు, కుటుంబాలను వైసీపీ మండల కన్వీనర్ హనుమంత రాయుడు, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్షి ఎస్సీ సెల్ తాలూకా నాయకులు తిప్పేస్వామితో ఆయన కలిసి వారిని పరామర్శించారు. వారితో మాట్లాడుతూ మీకు వైసీపీ పార్టీ జగనన్న కుటుంబ సభ్యులందరూ అండగా ఉంటాం భయపడొద్దు మీకు న్యాయం జరిగేవరకు అందరం కలిసికట్టుగా పోరాడదాం అని కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ ధైర్యం చెప్పారు. అధికారం శాశ్వతం కాదు అధికారం వచ్చిన తర్వాత ఎదుటి వాళ్ళని ఇబ్బంది పెట్టాలనుకోవడం పద్ధతి కాదు అన్నారు. జంబగుంపుల గ్రామంలో గొల్ల శాలిని, లక్ష్మీల పట్ల టిడిపి నాయకులు ప్రవర్తించిన తీరును జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. ఆ సమస్య మరవకముందే తలారి రత్నమ్మ కూతురు శాంతిలపై దురుసుగా ప్రవర్తించడం మంచి ప్రవర్తన కాదు మహిళలను గౌరవించడం మనసంప్రదాయం, మన సాంప్రదాయాన్ని మరిచి మహిళలలను అన్నది చూడకుండా దురుసుగా ప్రవర్తించడం తెలుగుదేశం పార్టీ నాయకులకు మంచిది కాదని ఆయన హితువుపలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ సింగల్ విండో అధ్యక్షులు వన్నూర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈర్లగో%శీ%ది రాము, మహేంద్ర నాగరాజు, వైసీపీ పంచాయతీ కార్యదర్శి మచ్చేంద్ర మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా ఆనందరాజులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సగర (ఉప్పర) వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా కనేకల్లు కి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద రాజులు నియమతలైనారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## ప్రజా ఉద్యమ పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

### మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం - మాజీ ఎంపీ తలారి రంగయ్య



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ప్రజా ఉద్యమ పోస్టర్లను మాజీ ఎంపీ తలారి రంగయ్య సోమవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను దారుణంగా మోసం చేస్తుందని, మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నామని మాజీ ఎంపీ తలారి రంగ అన్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లో తీస్తూ అన్యాయం చేస్తుందని ప్రభుత్వం పై మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. అనంతరం ప్రజా ఉద్యమ పోస్టర్లను ఆవిష్కరించి, కోటి సంతకాల కార్యక్రమంలో సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బోయ తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్టు నారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, ఎంపీపీ సోమనాథ్, దొడగట్ట తిప్పేస్వామి, హరినాథ్ రెడ్డి, వీరాంజనేయులు, బలి స్వామి, టైలర్ వన్నూరు స్వామి, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి చెకిముఖి ప్రతిభ పరీక్షల్లో కనేకల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థినులు డి అఖిల, ఎల్ ఇందుప్రియ, బి కావ్య, ఈశ్వరిలు విశిష్ట ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి చెకిముఖి పరీక్షలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రెహానా బేగమ్ మాట్లాడుతూ మా విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం మా పాఠశాలకే గర్వకారణం అన్నారు. ఈ విజయం ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదల ఫలితం అని అన్నారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ జిల్లా స్థాయి పోటీల్లోనూ అదే ఉత్సాహంతో పాల్గొని మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా అనంతపురం 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరములో జరిగిన కార్తీక దీపోత్సవం లో పాల్గొన్న భక్తాదులు.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

# ఘనంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

- 5 రోజులు పాటు సాగిన ప్రతిష్ఠ కార్యక్రమాలు
- సోమవారంతో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ముగిసినట్లు కమిటీ సభ్యులు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని చిన్న మిట్ట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారంతో ముగిసిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 5 రోజులు పాటు ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, కార్యక్రమాల్లో భాగంగా సోమవారం చివరి రోజు తెల్లవారుజామున రెండు గంటల నుండి సింహ లగ్నంపుష్కరాంశము నందు యంత్ర ప్రతిష్ట, బింబ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలతో పాటుగా మహా పూర్ణా వతి హెూమం, అయ్యప్ప స్వామికి నెయ్యాభిషేకం, కుంభాభిషేకం,నారాయణ సేవ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశామని, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా సోమవారం కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని వేద పండితులతో ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను దుశ్యాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మినీ మండపానికి 8 లక్షల రూపాయలు విరాళం ప్రకటించడం జరిగింది. ఆలయానికి కావాల్సిన ప్రవహరిగోడ, సిమెంట్ రోడ్డు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తానని తెలపడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఐదు రోజులపాటు పూర్తిస్థాయిలో అన్న దాన కార్యక్రమం చిన్న మిట్ట శ్రీ ధర్మశాస్త్ర ఆలయ కమిటీ సభ్య ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఆయనను సైతం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. సోమవారం చివరి రోజున సాయంత్రం మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కేరళ వాయిద్యాలతో, తాంత్రిక పూజలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల దారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం



**మడకశిర,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం నియోజకవర్గానికి చెందిన 58 మందికి 18, 53, 698. రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, పేద ప్రజలు అప్పులు చేసి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలకు సీఎం సహాయనిది ఎంతో సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు , కౌన్సిలర్లు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

### మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్




**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక నగర పంచాయతీ ప్రజలు తమ ప్రాంతం లో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేయాలనీ, సమస్య ల పరిష్కారం కోసం తగు చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. స్థానిక పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పంచాయతీ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను నిర్వహిస్తామన్నారు.,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల ద్వారా అందించి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు.

# ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారం

### ముఖ్య అతిథిగా పులివెందుల డిఎస్పి మురళి నాయక్




**తలుపుల, మేజర్ న్యూస్ :** ప్రతి నెల మాదిరిగానే ఈనెల కూడా రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భవతులకు పౌష్టికాహారం అందించడం జరుగుతోంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పులివెందుల డిఎస్పి మురళి నాయక్ హాజ రయ్యారు. డీఎస్పీ మాట్లాడుతూ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ చిన్న తనంలోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని, అలాగే ఈ ట్రస్టు భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని తెలుపుతూ ట్రస్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ట్రస్టు సేవా కార్యక్రమాలను మెచ్చి డీఎస్పీ మురళి నాయక్ పదివేల రూపాయలు ట్రస్టుకు విరాళం అందజేశారు. సోమవారం గర్భవతిలతో పాటు వైద్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు 130 మందికి భోజన సదుపాయం కలిగించారు. ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ ఈ కార్యక్రమాన్ని విచ్చే సినందుకు డిఎస్పి మురళి నాయక్ కి పూలమాలలు దృశ్యాలువులతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య అధికారి ఆశ్రిత, సూపర్వైజర్ రామ్మోహన్, ఎద్దుల రాముడు, ప్రభు, వేణు, ట్రస్టు సభ్యులు,ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అపోహలు తొలగించాలి

### సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో కుష్టు వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడంతో పాటు వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు నెలల్లో పూర్తిగా నయం అవుతుందన్నారు. జిల్లాలోని ప్రతి వ్యక్తికీ కుష్టు వ్యాధి పరీక్షలు చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేయించాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి కుష్టు వ్యాధి నిర్మూలన ప్రచార పోస్టర్లు జేసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, డిఎంహెచ్ డాక్టర్ డా. ఫిరోజా బేగం, జిల్లా కుష్టు నివారణ అధికారిణి డా. అనుపమ జేమ్స్, డిపిఎంఓ రెడ్డి కుమార్రెడ్డి పాల్గొన్నారు.

## జూడో లో మెరిసిన జాహ్నవి

### బంగారు పతకం సాధించిన విద్యార్థిని



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బోయ దాము కుమార్తె బోయ జాహ్నవి అరుదైన ఘనత సాధించింది. కాకినాడ లో ఈ నెల 9న జరిగిన జూడో రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించింది. విద్యార్థిని జాహ్నవిని చిన్నప్పటి నుండి టీడీపీ యువ నాయకుడు,తండ్రి బోయ దాము ప్రోత్సాహం అందించడంతో జాహ్నవి ఈ ఘనత సాధించి అందరితో శభాష్ అని కీర్తింపబ డుతోంది. విద్యార్థిని బంగారు పతకం సాధించడంపై మండల కేంద్ర వాసులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## షర్ఫుద్దీన్ దర్గా అభివృద్ధికి రూ.10 వేలు

### పులివెందుల డి.ఎస్.పి విరాళం



**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో కుమ్మరపేట లో ఉండే బాబా షర్ఫోద్దిన్ దర్గా అభివృద్ధి కోసం సోమవారం పులివెందుల డిఎస్పి బి. మురళి నాయక్ పదివేల రూపాయలు వితరణ చేశారు. కమి టీ సభ్యులు సమూహంగా అభివృద్ధి కొరకు తెలపగా స్పందించిన ఆయన తక్షణమే స్పందించి షర్ఫోద్దిన్ దర్గాలో కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ప్రతి సంవత్సరం దర్గా నందు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటామని డిఎస్పి కి కమిటీ సభ్యులు విన్నవించారు. ప్రతి సంవత్సరం ఉరుసు మహెూత్సవాల వేలాది మంది భక్తులు పాల్గొంటారని భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దర్గాను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విరాళ అందజేసిన డీఎస్పీకి దర్గా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. సందర్భంగా కార్యక్రమంలో ప్రభు వర్ధన్, పిల్లు, బావుల్లా, బాబ్జాన్, మురళి,జిలాన్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మోటర్లు కాల్చివేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామంలో వారంరోజుల్లో దాదాపు 5 సార్లు గ్రామ నీటిపథకం మోటర్ లను గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా కాల్చి వేస్తున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీని వలన ప్రజలకు నీటి ఎద్దడితో ఇబ్బందులు వస్తున్నాయని, గ్రామంలో సాధారణంగా బోర్ కాలిపోతే సర్పంచ్ యూసుఫ్ తక్షణమే మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరిస్తున్నారన్నారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నీటి మోటార్లను కాల్చి వేయడం దుశ్చర్యాన్ని కలిగిస్తోందని, ఇలాంటివి పునరావృతం అయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

## మండలానికి చేరిన హంద్రీనీవా జలాలు

### సంతోషం వ్యక్తం చేసిన గౌకనపేట గ్రామస్తులు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కృష్ణా జలాలు హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా తలుపుల మండలం దాటుకుని నంబులపూలకుంట మండలంలోని గౌకనపేట చెరువులోకి ప్రవేశించాయి. దీంతో గౌకనపేట గ్రామస్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తలుపుల మండలం తో పాటు నంబుల పూలకుంట మండలానికి హంద్రీనీవా ద్వారా చెరువులకు నీటిని నింపుతామని హామీ ఇచ్చారు. హామీ మేరకు నేడు మండలం లోకి హంద్రీనీవా జలాలు చేరాయని గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## వివాహిత ఆత్మహత్య

**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉబిచర్ల పంచాయతీకి చెందిన నడిమి పల్లి గ్రామస్తురాలు సుకన్య (32) పంచాయతీ పరిధిలోని సుబ్బరాయునిపల్లి చెరువు కట్ట సమీపంలో ఉరి వేసుకుని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గొర్రెల కాపరులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ కలహాలతో మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని భౌతిక కాయని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ధర్మవరం చేనేతల చిరకాల స్వప్నం సాకారం

- మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్‌కు భూమి కేటాయింపు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సత్యకుమార్ యాదవ్
- మెగా క్లస్టర్ ఏర్పాటుతో వేలాది మందికి ఉపాధి
- రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం
- మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గం లోని చేనేత కార్మికుల ఎన్నో ఏళ్ల కల నేడు సాకారమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మంగళవారం ధర్మవరం మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్‌కు భూమి కేటాయించేందుకు ఆమోదం లభించింది. ఈ చారిత్రాత్మక నిర్ణయం వెనుక రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ, కృషి మరువలేనిది. ఆయన నిరంతర ప్రయత్నాల ఫలితంగా ధర్మవరం చేనేతల ఆత్మగౌరవానికి కొత్త ఊపిరి లభించింది అని హరీష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్దసంఖ్యలో చేనేత కార్మికులు ధర్మవరం కదిరిగేట్ వద్ద చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి, మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ధర్మవరం చిరకాల వాంఛ నెరవేర్చినందుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు . రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి2024 ఎన్నికల ప్రచార సమయంలో ఆయన ధర్మవరం చేనేత కార్మికుల అభ్యున్నతికి మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో, మాటకు కట్టుబడి అహర్నిశలు ప్రజల కోసమే శ్రమించే నాయకుడు సత్యకుమార్ యాదవ్ ని మించిన వారు లేరని మేము గర్వంగా చెప్పగలం. ఈ నిర్ణయం ధర్మవరం అభివృద్ధి చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ క్లస్టర్ స్థాపనతో వేలాది చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తుంది. స్థానికంగా ఉత్పత్తి, మార్కెటింగ్, ఆధునిక సాంకేతికతతో చేనేత పరిశ్రమకు కొత్త ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుంది. చేనేతలకు శ్రమకు గౌరవం దక్కే రోజులు దగ్గర్లోనే ఉన్నాయనీ హరీష్ బాబు తెలిపారు.

# తల్లి చనిపోవటంతో అనాథలైన పిల్లలకు ఆర్థిక చేయూత



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆకస్మాతుగా తల్లి చనిపోవడంతో అనాథలుగా మారిన పిల్లలకు తెదేపా నాయకులు ఆర్థిక సహాయ అందజేశారు. పాలసముద్రం గ్రామం నందు ఎస్ సి కాలనికి చెందిన కె రామంజినేయులు రెండు సంవత్సరాల కిందట అనా రోగ్య కారణంగా మరణించడం జరిగింది. భార్య రామంజినమ్మ ముగ్గురు పిల్లలను కూలీ పనులకి వెళ్లి కుటుంబం పోషణ సాగిస్తుంది. కానీ నిన్న ఆకస్మికంగా నిన్న రామంజీనమ్మ మరణించడం జరిగింది. ఆ కుటుంబం ఒక పెళ్లి కానీ కూతురు, కొడుకు అనాధలు గా మారారు. ఈ విషయం తెలిసి రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత మ్మ ఆదేశాలతో పాలసముద్రం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం సహకార బ్యాంకు అధ్యక్షులు చంద్ర, మనోహర్, ఇర్షాద్, కె జయచంద్ర రెడ్డి, సన్ని, సుధాకర్, మల్లి, జయరామ్, మండ్లి నాగప్ప, ఇల్లూరి నరసింహ, లింగప్ప, బి నరసింహమూర్తి, యు గంగాధర్ పాల్గొన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందించి అండగా ఉంటాం అని మంత్రి ద్వారా తెలియజేశారు.

# ఆ వార్డుల్లో సీసీ రోడ్లు..

# కాలువలు వేయించండి

- ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి
- విజయవాడలో మంత్రి సత్య కుమార్ కు విన్నవించిన టిడిపి నేత కొత్తపేట ఆది.



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణానికి చెందిన తెలుగుదేశం నాయకుడు ఆవుల ఆదినారాయణ (కొత్తపేట ఆది) పట్టణంలో పలు వార్డులలో సిసి రోడ్లు, కాలువలు లేక ప్రజలు ఇబ్బంది కి గురి అవుతున్నారని మంత్రి సత్య కుమార్ యాదవ్ కు విజయవాడలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కొత్తపేట ఆది మాట్లాడుతూ.... పట్టణంలోని పార్థసారథి నగర్, కొత్తపేట, రాంనగర్, తారక రామాపురం మరియు గుట్ట కింద పల్లి ప్రాంతాలలో రోడ్లన్నీ దయనీయమైన పరిస్థితిలో ఉన్నాయని కాలువలు శిథిలమై మురికి నీరు అన్ని రోడ్లపైకి వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. పట్టణంలో 25- 575- 5- 4, 25/585- 9- 1,2, కొత్తపేట, మారుతి నగర్, తారక రామాపురం, గుట్టకిందపల్లి లోని 31- 1097- ఏ - 1, 31/777- 1, 29/524, 29/532- 4, ఏరియాలలో సిసి రోడ్లు, కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే కాలువలు, రోడ్లు వేయించి ప్రజా సమస్యలను పరిష్కరిద్దామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## హిందూపురంలో

# జర్నలిస్టులపై దాడికి నిరసన

హిందూపురం మేజర్ న్యూస్:- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గం లో జర్నలిస్టులకు రక్షణ లేకపోవడం పై హిందూపురం ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. చిలమత్తూరు మండల ప్రజాశక్తి విలేఖరి శంకర్ పై టిడిపి నాయకుడు నాగరాజ్ యాదవ్, అతని కుమారుడు హరీష్ దాడి చేసిన నేపథ్యంలో జర్నలిస్టులు మండిపడ్డారు. సోమవారం హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. విలేకరులకు రక్షణ కల్పించే చట్టాలు కావాలి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ విషయంపై విద్యార్థి సంఘాల నాయకులు కూడా పాత్రికేయులకు మద్దతు ప్రకటించి, దాడి చేసిన వారి పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.



## పంట కోత ప్రయోగంతో

# పంట దిగుబడి తెలుస్తుంది

**మండల వ్యవసాయ అధికారి ముస్తఫా.**



**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్** పంట కోత ప్రయోగం వలన పంట దిగుబడి తెలుస్తుంది అని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల రెవెన్యూ గ్రామ పరిధిలో పర్యవేక్షణ నిర్వహించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా పంటకోత ప్రయోగమును రైతు జి శివయ్యకు చెందిన 25 చదరపు మీటర్లలో పంటను తొలగించి దిగుబడి అంచనా వేయడం జరిగిందని తెలిపారు. 25 చదరపు మీటర్లకు 0.890 గ్రాముల దిగుబడి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ మీనా, ఏ ఈ ఓ అశ్విని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేయాలి

**రూరల్ ఎస్సై శ్రీనివాసులు**



**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్** గ్రామాలలో సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కారానికి కృషి చేయాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు రూరల్ పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులకు గ్రామైక్య మహిళా సంఘం వారితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు చిన్న పిల్లల విషయంలో జరిగే నేరాలకు సంబంధించిన వాటిని గూర్చి వివరించారు. అంతేకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు తెలపాలని తెలిపారు. అంతేకాకుండా గ్రామాలలో చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం అందరిమీద ఉందని వారు తెలిపారు. గ్రామ శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యం ఉండరాదని వారు స్పష్టం చేశారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు






రాప్తాడు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని గొల్లపల్లి వద్ద ఉన్న మాంటిస్సోరి ఎలైట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పవన్ తేజ అండర్ -14 కేటగిరిలో రక్షిత, గురు వర్షిణి 10వ తరగతి మరియు లిఖిత్ 11వ తరగతి (ఇంటర్ మీడియట్) అండర్ -19 కేటగిరిలో జిల్లా స్థాయిలో హ్యాండ్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ సమీరారెడ్డి, ఎండి కృష్ణ భరత్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ఈ నెల 23,24,25 తేదిలలో ప్రకాశం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వాలని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ ప్రతాప్ రెడ్డి , కోచ్ ఉదయ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

## శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి

# ఆలయానికి మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి లక్ష విరాళం



గాండ్లపెంట, మేజర్ న్యూస్:మండలంలోని చిన్న మిట్ట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఐదు రోజులుగా అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో కదిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దారెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రాక సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆపై దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు డాక్టర్ పి వి సిద్దారెడ్డి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం డాక్టర్ పివి సిద్దారెడ్డి కి దృశ్యాలువ కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నాయకులకు సూచించారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం నియోజకవర్గ పరిధిలోని బసవన పల్లి, నరసంభూది, గౌడనహళ్లి పంచాయతీ ల ,నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు మంజూరైన నిధులు, పనుల గురించి అదేవిధంగా భవిష్యత్తులో గ్రామ పంచాయతీలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల పై వారు చర్చించారు. ఒక్కొక్క గ్రామపంచాయతీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు, ప్రభుత్వ కార్యాలయాల నుండి గ్రామపంచాయతీలో అవసరమున్న పనుల గురించి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన నాయకులకు సూచించారు. గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా బలపడేందుకు ప్రణాళికలు



రూపొందించుకోవాలన్నారు, గ్రామంలో ఉన్న నాయకులు కార్యకర్తలు కలిసిమెలిసి పనిచేసుకోవాలని ఏవైనా ఇతరత్రా సమస్యలుంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ బూత్, యూనిట్, గ్రామ కమిటీ, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమంకు తరలిరండి

### నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 10:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గా కేంద్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రైవేటీకరణను నిలిపివేయాలని నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప ఆధ్వర్యంలో నిరసనగా మడకశిర నియోజకవర్గంలో మడకశిర పట్టణం నందు తేదీ: 12 /11 /2025 ఉదయం 10 గంటలకు మడకశిరలో నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగా సోమవారం స్థానిక మండల కేంద్రంలోని వైయస్సార్ కూడలి నందు మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండలంలోని రాష్ట్రస్థాయి నాయకులు, నియోజకవర్గం అనుబంధ విభాగం అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, పంచాయతీ కన్వీనర్లు, అనుబంధ కమిటీ కన్వీనర్లు, పంచాయతీ కమిటీ సభ్యులు అనుబంధ కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీలు నాగభూషణ్, హనుమంతురాయ, నారాయణ గౌడ, మాజీ ఒక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ వీర కేతరాయ, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, సర్పంచ్ గోవిందప్ప, బీడీ నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ ప్రసాద్, రామ్మూర్తి, మాజీ టెంపుల్ చైర్మన్ మంజునాథ్, నారాయణప్ప, ఆటో తిప్పయ్య, వీరాపురం సురేష్, రాయుడు, మాజీ డీలర్ రామచంద్రప్ప, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

### స్కూల్ బస్సులు తనిఖీ చేసిన ఆర్ టి ఓ శ్రీనివాసులు

**కదిరి, మేజర్ న్యూస్:** వాహనదారులు, డ్రైవర్లు రవాణాశాఖ నియమ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని కదిరి ఆర్ టి ఓ శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం స్థానిక ఆర్టిఓ కార్యా లయం వద్ద ఆర్టిఓతో పాటు ఎంవిఐలు వర ప్రసాద్, రాజేష్ లు ప్రైవేటు స్కూల్ వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణా శాఖ అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ప్రైవేటు స్కూల్ బస్సులు కండీషన్ లో పెట్టుకోవాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. సూచనలు, సలహాలు పాటించకపోతే వాహన ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, కావున ప్రతి ఒక్కరూ వాహనాలు జాగ్రత్తగా నడపాలని డ్రైవర్లకు తెలియజేశారు. దురదృష్ట వశాత్తు బస్సు లో ఏమైనా అగ్ని ప్రమాదాలు జరిగితే డ్రైవర్లు ఎలా వ్యవహరించాలో డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలలోనికి ప్రవేశించిన యువకుడు అరెస్ట్

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని అడపాల వీధిలో ఉన్న ఎస్టీ గురుకుల పాఠశాల లోకి ఈనెల 7వ తేదీన గోడ దూకి విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేసిన కుమ్మరోళ్లపల్లి కి చెందిన ఎర్ల మహేష్ అనే యువకుడిని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ డి వి నారాయణరెడ్డి తెలిపారు. గురుకుల పాఠశాల సెక్యూరిటీ గార్డ్ భూక్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసి సోమవారం మధ్యాహ్నం యువకుడిని కుమ్మరోళ్లపల్లి గ్రామ శివారులో అరెస్టు చేసి కదిరి కోర్టు నందు హాజరు పరచగా,14 రోజుల పాటు రిమాండ్ కోర్టు రిమాండ్ విధించడంతో కదిరి సబ్ జైలు కు తరలించినట్లు సిఐ తెలిపారు.



## ప్రజా అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

### జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్

### ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో 66 అర్జీలు స్వీకరణ

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం అనేది ప్రాధాన్యతా అంశమని, ప్రజల నుండి స్వీకరించే అర్జీలను సత్వరంగా పరిష్కరించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పోలీసు అధికారులను సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా ప్రజల నుండి 66, అర్జీలు స్వీకరించారు. ప్రజల వినతులను పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి, తక్షణమే సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ ..ప్రజల సమస్యలపై పోలీసులు చొరవ చూపి సత్వర చర్యలు తీసుకోవాలి అన్నారు. ప్రతి పిర్యాదును స్వీకరించి, న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల అర్జీలకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో , కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, మరియు, సైబర్ నేరాలు , ఇతర సమస్యలపై పలు పిర్యాదులు జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు సిఐలు శ్రీనివాసులు ఇస్మాయిల్ ,సిబ్బంది ఉన్నారు.




## ఫించను తీసుకోకుండానే మరణించిన ఆర్టీసీ ఉద్యోగి

### ఇప్పటికి అతని భార్యకు ఫించన్ మంజూరు చేయని వైనం

**కదిరి, మేజర్ న్యూస్:** ఏపిఎస్ ఆర్టీసీ కదిరి డిపో నందు 2019 ఆగస్టు 31న అసిస్టెంట్ డిపో క్లర్క్ గా పనిచేసిన షమీ వుల్లా వయోరీత్యా పదవీ విరమణ పొందారు. రిటైర్మెంట్ కు ముందుగానే తన ఫించన్ పేపర్లను డిపో మేనేజరు కదిరి డిపో లో పి.ఎఫ్ ఆఫీసు, విజయవాడ కు పంపారు. ఈ ఫించన్ పేపర్లను పి.ఎఫ్ ఆఫీసు,బర్కత్ పూర వారు పొగోట్టినామని, తదుపరి ఇంకొక ఫారం ను పెట్టు కోమ్మని 2021 లో పి.ఎఫ్ ఆఫీసువారు చెప్పగా,.మళ్ళీ పి.ఎఫ్ ఫారమును షమీవుల్లా పెట్టివున్నారు. తదుపరి 2024లో హయ్యర్ ఆప్షన్ కై అప్పు చేసి మరీ రూ.5,49,461.00 లు లక్షలను డిడి రూపంలో పి.ఎఫ్, బర్కత్ పూర వారికి పంపి, హయ్యర్ ఫించ న్ కోసం ఎదురుచూ సినాడు. రిటైర్డు అయి "6" సంవత్సరాలైనా ఫించన్ రాలేక, ఎన్నో మార్లు అధికారులు, పి.ఎఫ్ కి, బర్కత్ పూర, మంత్రులకు విన్నపాలు చేసిన ప్పటికి ఎవరూ కనిక రించలేదు. చివరకు ఆ దిగులుతోనే 2025 మార్చి 4న షమీవుల్లా మరణించారు. అత నికి ఇద్దరు కుమా ర్తెలు, భార్య ఉంది. వారి జీవనం సాగడం కష్టతరంగా మారిం దని, భర్త చనిపోయిన తదుపరి అతని భార్య అయిన నౌహీర మే-2025 మాసం లో విడో ఫించన్ కు దరఖాస్తు చేసుకోంది. కాని విడో ఫించన్ సైతం పి.ఎఫ్ అధికా రులు మంజూరు చేయలేదు. తన భర్తకు సకాలంలో పి.ఎఫ్ వారు ఫించన్ మంజూరు చేసివు న్నచో ఇలా అనా రోగ్యంకు గురైంది. తన భర్త చేసిన అప్పులు తాము కట్టాలని అప్పులు ఇచ్చినవారు ఒత్తిడి తెస్తున్నారని ఆమె తెలిపినది. చివరకు తన భర్తకు రావాల్సిన ఫించన్ అరియర్స్, తనకు విడో ఫించన్ ను మంజూరు చేయమని రవాణా శాఖ మంత్రికి, మైనారిటి చైర్మేన్, గవర్నర్, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టరుకు, బర్కత్ పూర ఆఫీసు వారికి లేఖలు వ్రాసింది. ఇప్పటికైన ఆమెకు న్యాయం చేయాలని వేడుకుంటుంది.



## మంత్రి రామానాయుడు దృష్టికి జిల్లేడు బండ ముంపు బాధితుల గోడు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పొడరాలపల్లి సమీపాన నిర్మిస్తున్న జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా ఇల్లు, పొలాలు, జీవనోపాధి తో పాటు సర్వం కోల్పోయిన వారిని ఆదుకోవాలని సోమవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు బాధితులు తమ గోడు వినిపించారు. పోడరాళ్లపల్లి సమీపాన పులజ ఆమోదం పొందకని జిల్లేడు బండ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, నిర్మాణానికి సేకరించి భూముల వివరాలు, నష్టపరిహారం ప్రకటిం చకనే నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ విషయమై అప్పటి అధికారులు దృష్టికి తెచ్చిన ఫలి తం లేదన్నారు. నిర్మాణానికి ప్రజల ఆమోదం కోసం సభలు నిర్వహించలేదని ఏకపక్షంగా నిర్మాణాలు చేపట్టడంతో తాము ఎంత భూమి కోల్పోవాల్సి వస్తుందని, ఎంత పరిహారం అందుతున్నది తెలియని పరిస్థి తిలో ఉన్నామన్నారు. గ్రామ సమీపాన రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడంతో గ్రామంలో నీటి ఊటలు పెరిగి ఇల్లు తుంసమవు తున్నాయని, ఏడాదికి రెండు పంటలు సాగు చేసి సారవంతమైన భూములు కోల్పోతున్నామని తమకు న్యాయమైన పరి హారం,



ఆర్ ఆర్ యాక్టీవ్ ద్వారా అందించాలని అలాగే పునరావాసం కల్పించాలని వారు ఈ సందర్భంగా మంత్రిని కోరారు. రిజర్వాయర్ నిర్మాణం కారణంగా నష్టపోతు న్న ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి రామానాయుడు బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పొడరాలపల్లి సర్పంచ్ నాగభూషణం, బీజేవైఎం కార్యదర్శి కుల్లాయప్ప పలు వురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో
# క్యాన్సర్ సెంటర్

- త్వరలో డయాలసిస్, క్యాన్సర్ సర్జరీ ఏర్పాట్లు
- సత్యసాయి పూర్వ విద్యార్థులు




**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి పూర్వ విద్యార్థులు క్యాన్సర్ తో బాధపడుతున్న రోగుల కోసం ప్రత్యేకంగా శ్రీ సత్య సాయి పాలియేటివ్ కేర్ అండ్ క్యాన్సర్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.. హాస్పిటల్



కోసం నూతనంగా నిర్మించిన భవనాన్ని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్ జే రత్నాకర్ ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు వేద పండితుల ఆధ్వర్యంలో హెూమాన్ని నిర్వహించారు హెూమంలో ఆర్జే రత్నాకర్ పాల్గొని పూజలు చేశారు అనంతరం క్యాన్సర్ సెంటర్ నూతన భవనాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు మొదట దీర్ఘకాలికంగా క్యాన్సర్ తో బాధపడే వారికి పాలియేటివ్ సెంటర్ ద్వారా సేవలందించేవారు. అయితే పూర్తిస్థాయిలో భవనం నిర్మించాలని తలించారు. ప్రశాంతి నిలయం వెస్ట్ గేటు దగ్గరలో 71 సెంట్లు స్థలాన్ని సేకరించి అందులో భవనాన్ని నిర్మించారు. హాస్పిటల్లో ప్రస్తుతము 24 బెడ్లు ఏర్పాటు చేశామని, త్వరలో డయాలసిస్ , క్యాన్సర్ సర్జరీ, కిమోతెరపి, సేవలను అందుబాటులో తీసుకొస్తున్నట్లు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు చేస్తున్న సేవలను ఆర్. జె రత్నాకర్ అభినందించారు.

# గంజాయి వ్యసనానికి బానిసలై.. గంజాయి విక్రేతలుగా..

-14 మంది అరెస్ట్
- డీఎస్పీ హేమంత్ కుమార్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** గంజాయి వ్యసనానికి గురై గంజాయి విక్రత లుగా మారిన 6 మందిని, గంజాయి సేవించిన ఎనిమిది మందిని మొత్తం 14 మందిని సోమవారం అరెస్టు చేసి వారి నుండి మూడు కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ శివరాముడుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. ముదిగుబ్బకు చెందిన నంద కుమార్ అనే వ్యక్తి వాహన డ్రైవర్గా జీవనం సాగిస్తున్నాడని, అతను బెంగళూరు, దూరప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో గంజాయి వినియోగానికి అలవాటు పడ్డాడని, అనంతరం అనంతపురం లోని టవర్ క్లాక్ వద్ద గల గంజాయి విక్రేత నుంచి గంజాయిని కొనుగోలు చేసేవాడని, ఆర్థిక ఆదాయం పొందాలని ఆలోచన తో తాను సేవిస్తూ వాటిని విక్రయించే వాడన్నారు. తమకు వచ్చిన సమాచారం మేరకు సోమవారం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సాయంకాలం గ్రామ శివారులోని ధాబా సమీపాన రైల్వే ట్రాక్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఆరుగురు గంజాయి వికరిస్తున్నవారిని, కొనుగోలు చేస్తున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి నుంచి గంజాయిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తమ దర్యాప్తు లో నందకుమార్, సాయి కుమార్, సాయి తేజ, నవీన్ కుమార్ రెడ్డి, గణేష్ అనే వ్యక్తులు అందరూ కలసి అనంతపురం కు చెందిన షికారి గోవింద్ అనే వ్యక్తి నుండి కిలో గంజాయి 18 వేలకు కొనుగోలు చేసి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లుగా




సిద్ధం చేసి ముదిగు బ్బకు చెందిన దాదా పీర్, నిధి కుమార్, నాగేష్, పవన్ కుమార్, గణేష్, ప్రణవ్ కుమార్ నాయుడు మరియు ఇద్దరు బాల నేరస్తులకు రహస్యంగా అమ్ముకొని డబ్బు సంపాదించేవారున్నారు. గంజాయి వికరించేవారితోపాటు కొనుగోలు చేస్తున్న యువకులంతా గంజాయి సేవిస్తూ వ్యసనాలకు బానిసలుగా మారిపోయారన్నారు. ఈ కేసుకు సంబంధించి క్షుణ్ణం గా దర్యాప్తు చేపట్టనున్నట్లు వీటి మూలాలు, సొమ్ము లావాదేవీలు పై విచారణ చేయనున్నట్లు ఆయన సందర్భంగా తెలిపారు. గంజాయి సేవించిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందఅన్నారు. సమావేశంలో ఎస్సై తో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన
# ఆసుపత్రిలో ఆకలి కేకలు..




**పట్టించుకోని అధికార యంత్రాంగం.....**
**అన్నం లేక అవస్థలు పడుతున్న సిబ్బంది వైద్యులు**
**పర్యవేక్షించని అధికారులు....**
**రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇదేంటి దారుణం**

**అనంతపురం, మేజర్ న్యూస్** పేరుకే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా ఇక్కడ వసతులే కాదు వైద్యులు వైద్య సిబ్బందికి కనీసం నాలుగు మెతుకులు కూడా అందలేని దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దాపురించింది. ఇక్కడి అధికారులు ఆసుపత్రి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలివేయడంతో అన్నం వస్తుందా లేదా అని పర్యవేక్షించలేని దారుణమైన దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొంది. ఇక్కడ విధులు నిర్వహించాల్సిన నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు మధ్యాహ్నం మూడు గంటలకు మాయమైతే మరుసటి రోజు 10 గంటల వరకు కనీసం చుట్టపు చూపు కూడా చూడలేని దౌర్భాగ్యం కనిపిస్తుంది. కేవలం నామమాత్రపు విధులు నిర్వహిస్తూ గత కొన్ని నెలల నుంచి కనీసం ఒక్క వార్డును కూడా పరిశీలించని దౌర్భాగ్యమైన దారుణమైన వ్యవహారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం రాత్రి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగం పై భాగంలో వైద్యులకు ఇక్కడి సిబ్బందికి భోజనాన్ని ఏర్పాటు చేశారు. కానీ కేవలం కొద్దిమంది మాత్రమే పూజించి మిగతావారు ఆకలితో అలాగే విధులకు వెళ్లాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ఇదేమిటని ప్రశ్నిస్తే భోజనం తెచ్చేకి వెళ్లారు అంటూ సమాధానం ఇస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు గాఢ నిద్రలో ఉన్నట్లుగా కనిపిస్తోంది.

# కారు.. బైక్ ఢీ..

**వ్యక్తికి తీవ్ర గాయాలు**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** :మండల కేంద్రమైన ముదిగుబ్బ సమీ పంలో సోమవారం సాయంత్ర సమ యంలో కారు, బైక్ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి తీవ్ర గాయా లపాలై ప్రాణాపాస్థితికి చేరుకున్నాడు. పులి వెందులకు చెందిన గౌస్ పీరా అనంత పురం నుంచి తన భార్యతో కలిసి ద్విచక్ర వాహనంలో పులి వెందులకు వెళు తుండగా మార్గమధ్యంలో ముదిగుబ్బ వద్ద అనంతపురం బైపాస్ రోడ్డులో వడ్డీపేట సమీపంలో కదిరి నుం చి వస్తున్న కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ సంఘటనలో బైక్ పై వస్తున్న గౌస్ పీరాకు తలకు దెబ్బలు తగిలి ప్రాణాపాస్థితికి చేరు కోగా అతని భార్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

విషయం తెలిసిన వెంటనే ముదిగుబ్బ హెడ్ కానిస్టేబుల్ షౌకత్ అలీ ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## అర్జీల పరిష్కారంపై
# నిర్లక్ష్యం వీడాలి..

-377 అర్జీల స్వీకరణ ..
-జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్.



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** నాణ్యతే ప్రామాణికం గా అర్జీల పరిష్కారం తో పాటు అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ భవనంలో ప్రతి సోమవారం జరిగే (పి జి ఆర్ ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండిఅర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ , అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డి ఆర్ ఓ మలోలా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు వివిధసమస్యలపైసమర్పించిన ర్జీలనుఆయాశాఖలఅధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీతగడువులోపుతప్పనిసరిగా పరిష్కరించా లన్నారు. ప్రాధాన్యత అంశాలపైసమీక్షలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అలాగే ఈనెల 17 నుండి 30 వరకు క్షేత్రస్థాయిలో ఇంటింటి కుష్టువ్యాధినిర్ధారణకార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారులకు సమన్వయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని విజయంతం చేయాలన్నారు.రేపటి రోజున మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినోత్సవంలో భాగంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ఆయాకార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడినవినతులను సమర్పించారు. ఈ రోజు కార్యక్రమంలో మొత్తం 377 అర్జీలు రాగా వాటిపై తగు చర్యలు తీసుకొని వాటినిపరిష్కరించాలనిశాఖల అధికారులకుఆదేశించారు.

# రామరాయల శాసనాన్ని గుర్తించిన మైనా స్వామి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని శ్రీ మాధవరాయ స్వామి గుడిలో శ్రీ కృష్ణదేవరాయల అల్లుడైన అరవీటి రామరాయల 1559 నాటి శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు. గోరంట్లలో సోమవారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మాధవ రాయల గుడి ముఖ మండపం దక్షిణ ద్వారం పక్కన తొమ్మిది అడుగుల పొడవు మూడున్నర అడుగుల వెడల్పు గల పెద్ద తెలుగు దానశాసనాన్ని గుర్తించానని తెలిపారు. మాధవరాయల స్వామి గుడిలో నిత్య పూజలు, కైంకర్యాలు నిర్విఘ్నంగా జరగడం కోసం ఆత్రేయ గోత్రం సోమ వంశోద్భవుడైన మహామండలేశ్వరుడు అరవీటి రామరాయలు శకవర్షం 1481 సిద్ధార్థి సంవత్సరం (జ్యేష్ట మాసం బహుళ 5) లో దాన శాసనాన్ని రాయించాడు. ఆంగ్ల సంవత్సరం ప్రకారం 1559 జూన్ లో గోరంట్ల పరిసరాల్లోని భూములను మాన్యంగా గుడికి దానం చేసినట్టు మైనా స్వామి వివరించారు. శుభమస్తు స్వస్తిశ్రీ జయభ్యుదయ శాలివాహన శకవర్షంబులు 14 81 అగునేటి సిద్ధార్థి సంవత్సరం (జేష్ట బహుళ 5) శ్రీమన్మహా రాజాధిరాజ రాజపరమేశ్వర వీర ప్రతాప శ్రీ వీర సదాశివ మహారాయలు విద్యానగరమందు రత్న సింహాసనారూఢుడై పృథ్వీ రాజ్యం చేయుచుండగా అని శాసనం సాగుతున్నది. శాసనం పై భాగంలో ఆంజనేయస్వామి శిల్పం నమస్కారముద్రలో సుందరంగా ఉంది. తుళువ సదాశివ దేవ మహారాయలను రాజుగా ఉంచి– బందీ చేసి అరవీటి రామరాయలు అన్నీ తానై రాజ్యాధికారం చలాయించేవాడని గోరంట్ల శాసనంతో పాటు పలు శాసనాలు చెబుతున్నాయని చరిత్రకారుడు పేర్కొన్నారు. నామమాత్రపు రాజును రాజాధిరాజ శ్రీ సదాశివ దేవ మహారాయలు, అరవీటి రామరాయల ఆత్రేయ గోత్రాన్ని, విజయనగరాన్ని (నేటి హంపి) విద్యానగరంగా, గోరంట్లను మాత్రం గోరంట్ల అని శాసనం స్పష్టం చేస్తున్నది. ఈ శాసన పరిశోధనలో పరిశోధకులు మైలారం మహేష్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరానికి చేనేత క్లస్టర్ రావడం ఆనందంగా ఉంది

- చేనేత కార్మికులకు ఉపాధి కలగడానికి అవకాశం
- క్లస్టర్ వెనుక మంత్రి సత్య కుమార్, పరిటాల కృషి మరువలేనిది
- చేనేత ప్రముఖులు సందా రాఘవ



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరానికి చేనేత క్లస్టర్ రావడం శుభ పరిణామం అని ఇందులో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నికలో ఇచ్చిన హామీని తొందరలోనే నెరవేర్చినట్లు అయిందని ప్రముఖ టిడిపి, చేనేత నాయకులు సందా రాఘవ ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం విజయవాడలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేశారు. చేనేత క్లస్టర్ రావడం వెనుక రేయింబల్లు కృషిచేసిన ధర్మవరం ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, కృషి ఎనలేనిదని అదేవిధంగా మంత్రికి అండగా నిలుస్తూ క్లస్టర్ ఏర్పాటులో తమ వంతు పాత్ర పోషించిన ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు సందా రాఘవ అభినందనలు తెలిపారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలోనే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ధర్మవరం చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతో తోడ్పడుతుందని, వందలాది చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం చేనేత రంగ పునరుజ్జీవనానికి దోహదం చేస్తుందని అన్నారు.ధర్మవరం చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ అంబటి అరుణ శ్రీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, టిడిపి నాయకులు కొత్తపేట ఆది, జింకా పురుషోత్తం, గుడిపాటి చంద్రశేఖర్, సాయి కృష్ణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్, సురేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా దుస్తులు పంపిణీ..

కళ్యాణదుర్గం సిఐ నీలకంటేశ్వర్



**రామగిరి మేజర్ న్యూస్:** క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయుడు ఓబులేష్ పేర్కొన్నారు. సోమవారం రామగిరి మండలంలోని కుంటిమద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులకు కళ్యాణదుర్గం సిఐ నీలకంటేశ్వర్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. పిడి ఓబులేష్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహించాలని కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సి నీలకంఠేశ్వర్ పదివేల రూపాయల విలువైన 20 జతల క్రీడా దుస్తులను కుంటిమద్ది ఉన్నత పాఠశాలకు విరాళంగా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే సీఐ నీలకంటేశ్వర్ కూడా స్వతహాగా కోకో జాతీయ స్థాయి క్రీడాకారుడు కావడం వలన క్రీడాకారులు పడే ఇబ్బందులు తెలుసుకొని క్రీడాకారుల ను ప్రోత్సహించాలని నిర్ణయించుకోవడం జరిగినది . క్రీడాకారులకు సహాయం అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ అనంత పద్మనాభం, వ్యాయామ ఉపాధ్యాయుడు చిత్ర ఓబులేష్ మరియు స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీ జగన్నాథం , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సీఐ నీలకంటేశ్వర్ కు ధన్యవాదాలు చెప్పడం జరిగినది . భవిష్యత్తులో కూడా మా పాఠశాల విద్యార్థులకు వారి యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగింది.

# అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న వాచ్ మెన్ పై చర్యలు తీసుకోవాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉరవకొండ మండలం సర్వజన ఆసుపత్రిలో .. వాచ్మెన్ గా విధులు నిర్వహించాల్సిన నాగేంద్ర అనే ఉద్యోగి... ఆసుపత్రిలో మృతదేహాలకు మృతుల బంధువుల నుంచి పోస్టుమార్టం నిర్వహిస్తూ.. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని.. అతనిపై చర్యలు తీసుకోవాలని సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా అధికారులకు జై భీమ్ భారత్ రావు పార్టీ జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ వినతిపత్రం అందజేశారు. సందర్భంగా రామప్ప నాయక్ మాట్లాడుతూ మృతదేహాలకు .. పోస్టుమార్టం నిర్వహించాలంటే.. శిక్షణ పొందిన.. ఉద్యోగులే చేయాలని, అలాంటి ఒక వాచ్మెన్ మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తే.. న్యాయపరమైన కేసులలో. కీలక ఆధారాలు తారుమారయ్యే పరిస్థితి ఉందన్నారు. అసిస్టెంట్ గా అధికారికంగా నియమితులైన అశోక్ ను... డ్రెస్సింగ్ విధులకు మాత్రమే పరిమితం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా వాచ్మెన్ ఉద్యోగి నాగేంద్ర పై అక్రమ వసూళ్లు విమర్శలు వస్తున్నాయని, విచారించి తగిన చర్యలు తీసుకోవాలని రామప్ప నాయక్ జిల్లా అధికారులను కోరారు.

## ధర్మవరం చేనేత క్లస్టర్‌కు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర

- మంత్రి సత్యకుమార్ కృషి మరువలేనిది
- బీజేపీ నాయకులు



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం లో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయడానికి కేబినెట్ ఆమోదం ముద్ర వేయడం శుభ పరిణామం అని ధర్మవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ పేర్కొన్నారు. విజయవాడ మంత్రి సత్యకుమార్ కార్యాలయం లో ధర్మవరం బిజెపి నాయకులు కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. అంబటి అరుణశ్రీ, ఎంపీపీ ఆదినారాయణ మాట్లాడుతూ..ధర్మవరం చేనేత పరిశ్రమ అభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతో తోడ్పడుతుందని, వందలాది చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం చేనేత రంగ పునరుజ్జీవనానికి దోహదం చేస్తుందని అన్నారు.ధర్మవరం చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, సురేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

- ప్రజలకు ఇబ్బంది లేకుండా సేవలందించండి
- మునిసిపల్ సిబ్బందితో హరీష్ బాబు



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు రెండు ముఖ్యమైన సమీక్షా సమావేశాలను నిర్వహించారు. మొదటగా ధర్మవరం మున్సిపాలిటీ శానిటరీ అధికారులతో జరిగిన సమావేశంలో, పట్టణంలోని ప్రతి వీధి, ప్రతి వార్డు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని హరీష్ బాబు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండా చెత్తాచెదారం, డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిగా శుభ్రపరచాలని ఆదేశించారు."ధర్మవరం పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా నిలబెట్టడం మనందరి బాధ్యత. ప్రతి ప్రాంతాన్ని శుభ్రంగా, పచ్చదనంతో నింపేలా అధికారులు కృషి చేయాలి," అని ఆయన అన్నారు.తదుపరి సమావేశంలో మున్సిపాలిటీ వాటర్‌లైన్ మెన్స్‌తో మాట్లాడిన హరీష్ బాబు, పట్టణ ప్రజలకు నీటి సరఫరా నిరాటంకంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు."ఎక్కడా నీటి కొరత రాకూడదు. నీరు వృధాగా పోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలి. ప్రతి ఇంటికి సమయానికి నీరు అందేలా చూడాలి," అని ఆయన సూచించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సదుపాయాల మెరుగుదలలో మంత్రి మార్గదర్శకత్వంలో బీజేపీ శ్రద్ధతో ముందుకు సాగుతుందని హరీష్ బాబు తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన అక్షయ ఈ టెక్నో స్కూల్ విద్యార్థి...

**విద్యార్థిని అభినందించిన కరస్పాండెంట్ సుదర్శన్, ప్రిన్సిపాల్ భవాని...**



రామగిరి మేజర్ న్యూస్: ప్రైవేటు పాఠశాలల్లో విద్యకు దీటుగా క్రీడల్లో కూడా విద్యార్థులు రాణిస్తున్నారు. రామగిరి మండలంలోని పేరూరు అక్షయ ఈ టెక్నో స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయింది. ఇటీవల ఎస్ జి ఎఫ్ అండర్ 14 వారు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కబడ్డీ క్రీడ నందు ఎనిమిదవ తరగతి చదువు తున్న జి ఉదయశ్రీ అనంతపురం జట్టు తరఫున అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సుదర్శన్ ప్రిన్సిపాల్ భవాని విద్యార్థిని, పి ఈ టి లు శరత్, ఫణి కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు.

## వీధిలైట్లు ఏర్పాటు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని 27వ వార్డు ఆస్పత్రి పాలెం లో సోమవారం కౌన్సిలర్ రేష్మ పర్వీన్ పర్యటించారు.ప్రజా సమస్య పరిష్కారంలో భాగంగా వీధిలైట్లు ఏర్పాటు చేశారు.అనంతరం రేష్మ మాట్లాడుతూ.. ప్రజా సమస్య పరిష్కారం, పట్టణాభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. సమస్యలు ఏవైనా ఉంటే తెలియజేయాలని కోరారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులతోనే...

# అధిక దిగుబడులు

## నవనిర్మాణ, ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణ తరగతులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో నవ నిర్మాణ ఫౌండేషన్, డా. ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఎన్జీవో కార్యాలయంలో రైతుల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో మామిడి, బత్తాయి, నిమ్మ, కొబ్బరి, దానిమ్మ పంటల తోటల యాజమాన్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, పండు నాణ్యత పెంపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రధాన వక్త డా. ఆర్.ఎస్.ఎస్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు, బయో ఉత్పత్తుల ప్రాముఖ్యత, రైతుల ఆదాయాన్ని పెంచే సాంకేతిక పద్ధతులపై విలువైన సూచనలు అందించారు. నవ నిర్మాణ ఫౌండేషన్ చైర్మన్ , బ్లూ క్రాప్ ది ఫార్మిస్ట్ సీఈఓ పొన్నన రాంబాబు సమన్వయంతో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, "రైతు జ్ఞానం పెరిగితేనే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందనీ, రైతులకి ప్రత్యక్ష శిక్షణతో పాటు ఫీల్డ్ విజిట్స్ ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించడం మా లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లాలో రైతులకు ఉచితంగా ఫీల్డ్ విజిట్ సదుపాయం కల్పించేందుకు ఒక ప్రత్యేక ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ నియమించనున్నట్లు ప్రకటించారు. స్థాపకురాలు సాయి జ్యోతి, అస్ట్యూట్ లీగల్ అండ్ బిజినెస్ అడ్వైజర్స్ పొన్నన జగదీశ్వరరావు, అజయ్, ఎన్జీవో బాలకృష్ణ , ఇతరులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో 150 మందికి పైగా అనంతపురం జిల్లా రైతులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం శిక్షణ కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన బాలకృష్ణ ను ఘనంగా సన్మానించారు.



యాడికి మండలంతో పాటు తాడిపత్రి నియోజకవర్గంలోని

# అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

## జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షులు వి వెంకట రాముడు యాదవ్


**యాడికి, మేజర్ న్యూస్ :** ఏపి రైతు సంఘము ఆధ్వర్యంలో యాడీకీ మండలముతో పాటు తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షులు వి వెంకట రాముడు యాదవ్ యాడికీ మండల తహశీల్దార్ కార్యాలయము దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాడికి మండలముతో పాటు తాడిపత్రి నీయోజకవర్గములోని అన్ని మండలాలలో పత్తి, వేరుశనగ, మొక్కజోన్న తదితర పంటలు సాగుచేసి జూన్, జూలై నెలలో సరైన వర్షాలు లేక పంట పెట్టుబడి కూడరాక రైతులు నష్టపోయినారు. కాని కరువు మండలాల జాబితాలో మానీయోజకవర్గాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయి. రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి. పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యము లేదు అని, గోప్ప, గోప్ప మాటలు చెప్పడం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రతి రైతుకు 20 వేల రూపాయలు అన్నదాత సుఖీభవ వెంటనే అందించాలని, పంటలు నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టాలు రూపొందించాలని ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో తాడిపత్రి నియోజకవర్గ అద్యక్ష కార్యదర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణ, రైతు సంఘము నాయకులు, రాముడు, రాఘవ, శివశంకర, చిన్నకుళ్ళాయిరెడ్డి, రసూల్ వెంకటరమణ, రామప్ప, ఆదిరంగారెడ్డి, మారుతిప్రసాదు, సిపి వెంకటనాయుడు, కొత్తపల్లి పాల్గొన్నారు.

నూతిమడుగు గ్రామంలో వైసీపీ ఆధ్వర్యంలో

# ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ పోస్టర్లు విడుదల

**కంబదూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం ఈ నెల 12వ తేదీన కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో తలారి రంగయ్య ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలో వైసీపీ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలిసి 'ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ' పోస్టర్లను వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోంది. ధనార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యంతో పాటు పేద విద్యార్థుల వైద్య విద్య కలను సాకారం చేసే దిశగా అడుగులు వేశారు. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి 7 కళాశాలలు పూర్తి చేశారు. ఐదింట్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయి. 10 మెడికల్ కళాశాలల నిర్మాణాలు 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తి చేశాం. రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నా చంద్రబాబుకు పట్టడం లేదు. తన అనుచరులకు కళాశాలలను అప్పగించాలని చూస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన





'ప్రజా ఉద్యమం' కోటి సంతకాల సేకరణ నియోజకవర్గం వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా కోటి సంతకాల సేకరణలో కళ్యాణదుర్గం లోని నిరుద్యోగ యువకులు, మహిళలు, రైతులు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛందగా భాగస్వాములు అవుతున్నారన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అవసరమైతే సుప్రీంకోర్టు న్యాయ స్థానాన్ని, కూడా ఆశ్రయిస్తాం అన్నారు. కూటమి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవడానికి ఈనెల 12వ తేదీన కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో పీఏసీ సభ్యులు, కళ్యాణదుర్గం కళ్యాణదుర్గం సమన్వయకర్త శ్రీ డాక్టర్ తలారి రంగయ్య ఆధ్వర్యంలోనిరసన ర్యాలీ చేపట్టి రెవిన్యూ డివిజన్ ఆర్డీఓ అధికారికి వినతిపత్రం అందజేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కంబదూరు వైఎస్ఆర్సిపి పార్టీ రూరల్ కన్వీనర్ కదిరిదేవరపల్లి గొల్ల హనుమంత రాయుడు, ఎంపీపీ భీమేష్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామ్మోహన్ యాదవ్, వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆనంద్ చౌదరి, ఎంపీటీసీ లింగమూర్తి, సీనియర్ నాయకులు రాము, నూతిమడుగు వైఎస్ఆర్సిపి పార్టీ పంచాయతీ అధ్యక్షులు గురుమూర్తి, యువ నాయకులు ములకనూరు రాజు, వైఎస్ఆర్సిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తిమ్మ రాయుడు, ఐటీ వింగ్ అధ్యక్షుడు పవన్ కుమార్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ వసంత్, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రత్యేక గ్రామసభలు

## ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామ కంఠాల్లో ఇల్లు, స్థలాలకు ప్రాపర్టీ కార్డులు జారీ చేసే ముందు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరణకు నేటి నుంచి గ్రామ సభలో నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో మండలంలోని గ్రామసభల వివరాలను వెల్లడించారు. 2025 నవంబర్ 11, 12వ తేదీలలో రెండు రోజులపాటు మైలారం పల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 13వ తేదీ పెన్నహోబిలం, 14న కోనాపురం, 17న రాచర్ల, 18న ఇంద్రావతి, నవంబర్ 19, 20వ తేదీల్లో వైరాంపురం, 21, 22వ తేదీల్లో పెద్ద ముష్టూరు, 24వ తేదీ లత్తవరం తండా లో గ్రామసభలు జరగనున్నట్లు ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ సర్వే శాఖలు సంయుక్తంగా గ్రామసభలు నిర్వహిస్తాయని అన్నారు. గ్రామసభల్లో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించాకే ప్రాపర్టీ కార్డులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు అత్యంత పారదర్శకంగా గ్రామసభల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఉరవకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ పాల్గొన్నారు.



# వెంకటంపల్లి తాండాలో తాగు నీటి సంక్షోభం

## ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం వెంకటంపల్లి తాండాలో ట్రాన్స్ఫార్మర్ లేకపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. తాండా కాలనీలో నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గ్రామస్థులు కంబదూరు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్‌కు గ్రామస్థులు రాజా నాయక్, తిమ్మా నాయక్, హేమ్లా నాయక్, వెంకటేష్ నాయక్, హనుమాన్ నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఒక రైతు పొలం నుండి తాత్కాలిక కనెక్షన్ తీసుకుని కాలనీలోకి నీరు పంపించేవారమన్నారు. అయితే ఇప్పుడు ఆ కనెక్షన్ నిలిపివేయడంతో తాండాలో నీటి సమస్య తీవ్రమైందన్నారు. వెంటనే కొత్త ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు ఏర్పాటు చేసి, తాండా కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రజలకు నీటి సరఫరా పునరుద్ధరించాలంటూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తహసీల్దార్ గ్రామస్థుల ఫిర్యాదు స్వీకరించి, సంబంధిత శాఖాధికారులకు విషయం తెలియజేసి త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ బాలకిషన్ హామీ ఇచ్చారు.



# రామాంజనేయులకు నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

## ఎంపీటీసీ హనుమంత్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని హులికల్ వైసిపి ఎంపీటీసీ హనుమంత్ రెడ్డి తండ్రి రామాంజనేయులు మృతికి మాజీ ఎంపీ తలారి రంగయ్య ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో తలారి రంగయ్య మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామాంజనేయులు మృతి పార్టీకు తీరనిలోటని, హనుమంత్ రెడ్డి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తలారి రంగయ్య అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.20లు విలువ చేసే పెయింట్ ను ఆలయ అభివృద్ధి కోసం సహాయం చేసిన ఎస్ఐ లోకేష్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి కోసం సాయం చేయాలని, అయ్యప్ప మాలాధారులు స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ ను కోరగా, సోమవారం 20 వేల రూపాయల వ్యయంతో తన స్వంత నిధులతో కలర్లను ఇప్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ ను ఆ ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప మాలాధారులు ఘనంగా సన్మానించి క్రతజ్ఞతలు తెలుపుకున్నారు.



## విద్యార్థులు వృత్తి విద్యా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులకు వృత్తి విద్య నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయులు అమ ర్నాథ్ పేర్కొన్నారు. కంబ దూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వృత్తి విద్య నైపుణ్యాలకు సంబంధించి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని వారి నైపుణ్యాలను ప్రదర్శించడం జరిగింది. ఈ ఆటోమోటివ్ కి సంబంధించిన పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య నైపుణ్య ఉపాధ్యాయులు ఎ.కవిత, ఈ మహేష్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు జేబులు నింపుకోవడానికే

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ

### వైసీపీ నేత రంగయ్య



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** చంద్రబాబు జేబులు నింపుకోవడానికి వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ ప్లాన్ వేశారని మాజీ ఎంపీ వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎనుముల దొడ్డి గ్రామంలో సోమవారం వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ నాట్య అకాడమీ చైర్మన్ చామలూరు రాజగోపాల్, దొడగట్టి నారాయణతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య రుత్తిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తే వారందరికీ వైద్య విద్యను అందరి ద్రాక్షగా చేసేందుకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటీకరణకు పూనుకొంటున్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణతో ముఖ్యమంత్రి చంద్రబాబు జేబులు నింపుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. వీటిని అడ్డుకునేందుకు వైసిపి వైసీపీ పార్టీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రచ్చబండ కోటి సంతకాలను సేకరించే మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రజలకు కలిగే ఇబ్బందులను నష్టాలను ఎదుర్కొనేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. కుందుర్పి మండలం ఏనుముల దొడ్డి గ్రామంలో వైఎస్ఆర్సీపీ శ్రేణులతో కలిసి "రచ్చబండ" కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపీ, మాజీ ఎంపీ డాక్టర్ తలారి రంగయ్య, నియోజకవర్గ నాయకులు, దొడగట్టు నారాయణ, మాజీ నాట్య అకాడమీ చేర్మెన్, చామలూరు రాజ్ గోపాల్, పాల్గొన్నారు. వైద్యకళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ "ప్రజాఉద్యమం" పేరిట ఈనెల 12న నిరసన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు, దుర్మార్గ చర్యలపై ప్రజల పక్షాన వైఎస్ఆర్సీపీ "ప్రజా ఉద్యమం" చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, కె. హనుమత రాయుడు, ఎంపీపీ కమల నాగరాజు, స్థానిక సర్పంచ్ మహాదేవమ్మ,వైసీపీ నాయకులు విజయ్ కుమార్, వన్నూర్ రెడ్డి, సర్పంచ్, మారుతీశ్వరి రామ్మూర్తి, వివిధ మండలాల కన్వీనర్లు, గోళ్ళ సూర్య నారాయణ, ఎం ఎస్ రాయుడు, సర్పంచులు, వెంకటేష్, అత్తావుల్లా, నియోజకవర్గం మహిళ నాయకురాలు, నాగలక్ష్మి, జె సి ఎస్ మండల కన్వీనర్, ఈ రాము, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు, తిప్పేస్వామి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, లింగప్ప, కురుబ, సంఘం, అధ్యక్షులు, శ్రీనివాసులు, ఐటి విభాగం, అధ్యక్షులు, మర్రిస్వామి, మేధావి విభాగం, అధ్యక్షులు, బాబు, మాజీ జడ్పీటీసీ రాజ్ గోపాల్, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక వైసిపి నాయకులు, బొమ్మ లింగ, ఆనంద్, చిన్నప్ప, ఆంజనేయులు, బాబు, స్టూడియో తిప్పేస్వామి, అలాగే రాష్ట్ర అనుబంధ సంఘాల నాయకులు, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మాల్యం.. హొన్నూరు

# మలుపు ప్రమాదకరం

### అడ్డంగా గుండు రాళ్ళు

### ప్రమాదం జరిగేంతవరకు అధికారులు స్పందించరా?





**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం పరిధిలోని మాల్యం గ్రామం నుంచి దర్గా హొన్నూరుకు వెళ్లడానికి మాల్యం నుండి పెట్రోల్ బంక్ ఎదురుగా పవర్ స్టేషన్ ముందు మలుపు రోడ్డుపై అడ్డంగా గుండ్ల రాళ్ళు వేసి తొలగించకపోవడం వలన ఈ రోడ్ అంతా చాలా ప్రమాదకరంగా ఉంది ప్రమాదం జరిగినప్పుడు అధికారులు వచ్చే దాని కన్నా ప్రమాదం జరగక ముందే అధికారులు త్వరపడితే నిండు ప్రాణాలను కాపాడిన వారవుతారని మాల్యం ప్రజలు తెలిపారు. దర్గాహొన్నూరులో ప్రసిద్ధిగాంచిన పురాతనమైన హొన్నూరు వలి తాత దర్గా ఉన్నది. మాల్యం నుండి దర్గాహొన్నూర్ కు వెళ్లవలసిన దారిలో మాల్యం పెట్రోల్ బంక్ దగ్గర టీ క్రాస్ నందు రోడ్డుకు అడ్డంగా పెద్ద పెద్ద రాళ్లు వేశారు కానీ తీయడం మరిచిపోయారు. ప్రతిరోజు కనేకల్ నుండి హొన్నూరు మీదుగా వందల మంది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణం చేస్తుంటారు. ఈ దారిలో ఉన్న రాళ్ళు పొరపాటున వాహనదారులకు తగిలిన రాత్రిపూట ప్రయాణించిన చాలా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. సోమ, మంగళవారం రెండు రోజులు పాటు దర్గా హొన్నూరు వలి ఉరుసు చాలా వైభవంగా జరుగుతుంది. హిందూ, ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండా దర్గా హొన్నూరు జాతరలో వేలలో ప్రజలు పాల్గొంటారు. దర్గాకు వెళ్లేవారు రాత్రి పగలు తేడా లేకుండా ద్విచక్ర వాహనాలు ద్వారా వెళుతుంటారు, కావున ఎటువంటి ప్రమాదము జరగక ముందే అక్కడ ఉన్న పెద్ద పెద్ద గుండు రాళ్లను అధికారులు, నాయకులు గమనించి వెంటనే రాళ్లను అక్కడి నుంచి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్సీ, ఎస్టీ , మైనార్టీలపై దాడులను అరికట్టాలి

### - జనగణనలో కులగణన చేపట్టాలని 18న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పిలుపు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశంలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయని, ఎన్ డి ఎ ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని దాడులను అరికట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండు చేశారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో బి.కేశవరెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి జగదీష్ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం సిపిఐ జాతీయ సమితి దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చిందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన 11 ఏళ్లలో దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు విపరీతంగా పెరిగాయని దాడులను ప్రోత్సహించే విధంగా పాలన ఉందనే బావన దేశ ప్రజల్లో అనుమానాలు వ్యక్తమైతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో 143 వెనుకబడిన కులాలు ఉన్నప్పటికీ బీసీలకు స్థానిక సంస్థలలో కేటాయించిన స్థానాలు తగ్గించడముతో వేలాది బీసీలు పదవులు కోల్పోయారన్నారు. తెలంగాణ ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టి దాని ఆధారంగా స్థానాలు కేటాయించిందని, ఆంధ్రప్రదేశ్లో కూడా చర్యలు తీసుకోవాలని జగదీష్ డిమాండు చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం జనగణనలో కులగణన చేపట్టాలనే ప్రధాన డిమాండుతో సిపిఐ ఆధ్వర్యంలో నవంబర్ 18న దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చిందని సిపిఐతో కలిసొచ్చే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగదీష్ సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యవర్గ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. జాఫర్, జిల్లా కార్యదర్శి పాత్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, పీట్ల రామకృష్ణ, గుంతపల్లి గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను కలిసిన జనసేన సిద్ధు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను జనసేన జిల్లా కార్యదర్శి సిద్దూ సోమవారం విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేశారు.



## మహాబలేశ్వర స్వామికి రుద్ర.. క్షీరాభిషేకం..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని కొల్హాపూర్ మహలక్ష్మి ఆలయంలో శ్రీ మహాబలేశ్వర స్వామికి రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, అష్టోత్తర శతనామావళి అలంకరణ పూజ అర్చకులు పుబ్బరాజు విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, చంద్రశేఖర్ బాబు రామకృష్ణ అయ్యప్ప స్వామి మాలదారులకు శివమాలదారులకు దాదాపు 200 మంది స్వాములకు ప్రసాద వినియోగం చేశారు.

## వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం కార్యక్రమం

# విజయవంతం చేయండి

### వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 10:** మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు మడకశిర నియోజకవర్గం కేంద్రంగా వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం కార్యక్రమం విజయవంతం చేయాలని వైకాపా మండల సీనియర్ నాయకుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సర్పంచ్ వాగేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రైవేటీకరణను నిలిపివేయాలని నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప ఆధ్వర్యంలో నిరసనగా మడకశిర నియోజకవర్గంలో మడకశిర పట్టణం నందు తేదీ: 12 /11 /2025 ఉదయం 10 గంటలకు మడకశిరలో నిరసన ర్యాలీ, సంబంధిత అధికారులకు వినతి పత్రాల సమర్పణ, ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పన ర్యాలీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని రాష్ట్రస్థాయి నాయకులు నియోజకవర్గం అనుబంధ విభాగం అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు పంచాయతీ కన్వీనర్లు అనుబంధ కమిటీ కన్వీనర్లు పంచాయతీ కమిటీ సభ్యులు అనుబంధ కమిటీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ కోరారు.



## ఆర్డిఓకు జర్నలిస్టులు, ప్రజాసంఘాల వినతి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పెనుకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చిలమత్తూరు మండల ప్రజాశక్తి విలేఖరిగా పనిచేస్తున్న శంకర్ ఈ నెల 9న "నాసిరకంగా రోడ్డు నిర్మాణం" అనే వార్త కథనం రాశాడు. ఈ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ నాగరాజు యాదవ్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ప్రజాశక్తి విలేఖరి శంకర్ పై దాడి చేశాడు. నాగరాజు యాదవ్ అతని కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం పెనుకొండ జర్నలిస్ట్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్డిఓను కోరారు.

### పాత్రికేయుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండల కేంద్రంలో రోడ్డు నాశరకంగా ఉందని ప్రజాశక్తి పత్రికలో ప్రచురించినందుకు మాపైనే వార్తలు రాస్తావా అని అక్కడ ఉన్నటువంటి టిడిపి నాయకుడు నాగరాజా యాదవ్, అతని కుమారుడు ప్రజాశక్తి విలేకరి శంకర్ పై భౌతికంగా దాడి చేస్తూ భయభ్రాం తులకు గురిచేయడం జరిగింది. అతను జరిగిన సంఘటన పోలీసులు ఫిర్యాదు చేయడం జరిగిందనీ, దాడికి పాల్పడిన టిడిపి నాయకుడు నాగరాజ యాదవ్, అతని కుమారునిపై చర్యలు తీసుకోవాలని కోరారు సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీప్రాంతీయ కమిటీ కార్యదర్శి జగన్మోహన్, బాబ్జాన్, సాంబశివ, రామ్మోహన్ ఉన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ యోచన విరమించుకోవాలి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ఆలోచనను విరమించుకోవాలని,జీవో నెం: 590 ను రద్దు చేయాలని కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మెంటరింగ్ కమిటీ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య విద్య కళాశాలను మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, పార్వ తీపురం ప్రాంతలా లోని 10 నూతన ప్రభుత్వం వైద్యం ( పి పి పి) విధానంలో ఏర్పాటు చేసి ఎందు కు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో నెంబర్ 590 ను రద్దు చేయా లను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు రిజర్వేషన్ వర్తించలేక 3,675 ప్రభుత్వ ఉద్యోగాలకు కోల్పోయారు. ఏకపక్షంగా అనాలోచిత విధానాలను తీవ్రంగా ఖండిస్తూ పేద విద్యార్థులకు మేలు జరిగే విధంగా వ్యవహరించాలన్నారు.

# వైసీపీ ప్రజా పోరుబాటను విజయవంతం చేయండి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, మెడికల్ కాలేజ్ లో ప్రైవేట్ పరం చేయడం. రాష్ట్రంలో విచ్చలవిడిగా కల్తీ మద్యం విక్రయించడం పై నిరసన తెలియజేస్తూ ఈ నెల 12న బుధవారం రోజున పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ మండలంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సోమవారం మండల కేంద్రంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైసీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి హాజరవుతారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పొరకల రమణ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మెడికల్ కాలేజీ ప్రైవేట్ పరం చేయకూడదని కోటి సంతకాల కార్యక్రమం ఉంటుందన్నారు. వైస్సార్ సర్కిల్ నుంచి ఎంపీడీఓ కార్యా లయం వరకు ర్యాలీ నిర్వహిస్తూ అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చిట్టి పాల ఆదినారాయణ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, పొరకల రమణ, అబ్బర్వర్లు కేశవ శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, మాజీ కన్వీనర్, రామాంజనేయులు, రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్



సెక్రటరీ, కుల్లాయి నాయక్, గ్రామ కమిటీ అధ్య క్షులు గోవింద్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు ఆనంద నాయ క్, కుల్లాయప్ప, శివా రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ హెచ్ భాష, గంగాపురం రవి, కురుమాల రవి, చంద్రారెడ్డి, రఘునాథ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దుద్దుకుంట శ్రీనివాస్ రెడ్డి, మహేష్ నాయక్, నంద వెంకటరెడ్డి , నరసింహారెడ్డి, చంద్రహాసరెడ్డి, బి రంగా రెడ్డి, నరసింహులు, రెడ్డప్ప అనిల్ భాష, శ్రీనివాసులు రెడ్డి, శేఖర, మహిళా నాయకురాలు చిన్నాదేవి, మోదీనమ్మ, తదితర నాయకులు ఉన్నారు.



## రేషన్ మాఫియా, మద్యం అధిక

# ధరల అమ్మకాలు అరికట్టాలి

### సిపిఎం నాయకులు డిమాండ్

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా వైన్ షాప్లో మద్యం ను ఎమ్మార్పీ రేట్ల కన్నా రూ.10 నుండి 30 రూపాయలు అదనంగా అమ్మి మద్యం ప్రియుల జేబులకు చిల్లు పెట్టి లక్షలు పోగేసుకుంటున్నారు. కాకుండా ప్రభుత్వ ఆదాయాలకు గండికొడుతున్నారని, అదేవిధంగా మండలం లో రేషన్ మాఫియా పెద్ద ఎత్తున జరుగుతోందని, రేషన్ బియ్యం అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారని ఇందుకు సంబంధించి మండలంలో సుమారు రెండుచోట్ల రేషన్ డంపింగ్ ప్రాంతాలు ఉన్నాయని ఇవన్నీ తెలిసిన సంబంధిత అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విడ్డరంగా ఉందని సిపిఎం నాయకులు ఆరోపించారు. ఈ విషయం పత్రికల్లో కూడా వార్తా కథనాలు వచ్చాయి. ఇప్పటికి అయినా రేషన్ మాఫియా , మద్యం అధిక ధరల మీద నియంత్రణ చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు హనుమయ్య , మాబు , కొండా వెంకటేష్ , నాగభూషణ , చేనేత కార్మిక సంఘం నాయకులు నాగరాజు , వలి , ఆనంద్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న , భవన నిర్మాణ కార్మిక సంఘం మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ భూములు కాపాడాలి..

# వామపక్ష నాయకులు



**నంబులపూలకుంట మేజర్ న్యూస్ :** మండలంలో దేవాదాయ, ఇరిగేషన్ చెరువుల భూములను కబ్జా కాకుండా కాపాడాలని, మండల వ్యాప్తంగా సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు మంజూరు చేయాలంటూ సోమవారం ప్రజా వేదికలో తాహసిల్దార్ దేవేంద్ర నాయక్ వామపక్ష పార్టీల నాయకులు గ్రామస్తులు వినతి పత్రాలు అందజేశారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల వేదిక లో పలు సమస్యల పైన ప్రజలు అర్జీలు అందజేశారు. దేవాదాయ భూములను 468 సర్వేనంబర్లు 35 సెంట్లు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, సర్వే నెంబర్లతో సహా తాసి ల్దార్ కు సిపిఐ నాయకులు, గ్రామస్తులు వినతి అందజేశారు. మండల వ్యాప్తంగా కొన్నేళ్లుగా రైతులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు తాహసిల్దార్ ను కోరారు. దేవాదాయ శాఖ సంబంధించిన భూములను, ఇరిగేషన్ చెరువులో ఉన్న ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయి లో సర్వే చేయించి భూమిని అన్యాక్రాంతం చేయకుండా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ దేవేందర్ నాయక్ హామీ ఇచ్చారు. ఎవరైనా దేవాదాయ భూమిని అమ్మిన కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. సాగు రైతుల పట్టాల విష యం జిల్లా అధికారులకు తెలియజేస్తామని తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముసికి నాటి రామిరెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, సోమిరెడ్డి సిపిఎం జిల్లా రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి, సిపిఎం మండల కన్వీనర్ రాజారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడు శంకర్ పై దాడి దారుణమైన చర్య

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** ప్రజాశక్తి విలేకరి శంకర్ పై దాడి చేసిన టీడీపీ నాయకులు నాగరాజు యాదవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మంచిది సిపిఎం చిల మత్తూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డీటీ జగన్నాథ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో టిడిపి ఆగడాలు అధికమ య్యాయని విలేకర్ల పై దాడి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారన్నారు. ఇది రాజ్యంగంపై జరిగిన దాడి అన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ నియోజకవర్గంలో ఇలాంటి ఘటన జరుగుతుంటే ఆయన స్పందించక పోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రజాసామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉంటుందన్నారు. అవినీతిపై ప్రశ్నిస్తే విలేకర్ల పై దాడి చేయడం దారుణమన్నారు. ఉన్నత అధికారులు స్పందించి అతను చేపట్టిన పనులపై విచారణ చేపట్టాలని క్వాలిటీ చెక్ చేయాలని అన్నారు. వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేష్, రామచంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



**ఎఫ్ ఐ ఆర్ నమోదు..** ప్రజాశక్తి పాత్రికేయుడు శంకర్ పై జరిగిన దాడి పై చిలమత్తూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మునీర్ అహ్మద్ తెలిపారు. నాగరాజు యాదవ్,అతని కుమారుడు హరీష్ యాదవ్ లు దారి మధ్యలో విలేకరి శంకరప్పను అడ్డు గించి సెల్ ఫోన్ లాక్కొని, ద్విచక్ర వాహనం లాక్కొని దాడికి పాల్పడ్డారని అతని శరీరంపై దాడి తాలుకు గాయాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు బాధితుడు ఎన్ శంకరప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రూ. 5వేలు విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ ఫయాజ్

**తలుపుల, మేజర్ న్యూస్:** మండలంలోని నూతన కాలవ గ్రామం నందు మహబూబ్ సుబహాని దర్గా నిర్మాణం కోసం సోమవారం తలుపుల మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ డీపీ ఫయాజ్ అహ్మద్ రూ.5000 విరాళ మంద చేశారు. సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## శివానుగ్రహానికి తరలివచ్చిన భక్తులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** కార్తీకమాసం సోమ వారం సందర్భంగా స్థానిక గణేశా హరిహర దేవాలయం లో అర్ధనారీశ్వరుని దివ్యలంకరణలో కొలువైన భవాని శంక ర్ స్వామిని దర్శించు కోవడానికి తెల్లవారు జాము నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. హైందవ సంస్కృతి సాంప్రదాయాలలో అత్యంత విలువైన కార్తీక సోమవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభి షేకాలు, హోమాలు, పూజలు నిర్వహించి వినట్లు పూజారి రఘునాథ శాస్త్రి తెలిపారు. అభిషే కాలు నిర్వహించిన భక్తులకు తీర్థప్రసా దాలు అందజేయడం జరిగిందన్నారు.

## ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం



**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సి రంగాపురం గ్రామంలో ప్రసిద్ధి చెందిన వీరమాతమ్మ దేవస్థానంలోని అమ్మవారికి ప్రముఖ వాస్తు పండిట్, శ్రీ భూమా నంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ధనుంజయ స్వామి కార్తిక సోమవారం పురస్కరించుకుని అమ్మవారికి ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ధనుంజయ స్వామికి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్వామీజీ శిష్య బృందం, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే .. ఆరోగ్యం పదిలం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతరం నగర శివారులోని శ్రీ వాణి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రత్యేక శిబిరం సోమవారం అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి గ్రామంలో మొదటి రోజు ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు .. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను.. శుభ్రంగా ఉంచుకోవాలని... అపరిశుభ్రత వల్ల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 పిఒ బాలచంద్ర , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం ను జిల్లా చేయాలి




**హిందూపురం మేజర్ న్యూస్:–** హిందూపురం ను జిల్లా కేంద్రం గా ప్రకటించాలని సోమవారం ఎం ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక హిందూపురం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకుడు రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హిందూపురం జిల్లాపై స్పందించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కూడా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జిల్లాల పునర్విభజనలో హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయాలని ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గతంలో స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలియజేసిన సంఘటనను పూర్తిగా మర్చిపోయారని, దానిని ఆయన గుర్తు చేసుకోవాలన్నారు. నియోజకవర్గం ప్రజలు తెలుగుదేశం పార్టీకి చాలా చేశారని హిందూపురం ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినటువంటి జిల్లా కేంద్రం ప్రకటించాలని అన్నారు. కార్యక్రమంలో అనిల్, హరీష్, సతీష్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ ని అభినందించిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి

**అనంతపురం, మేజర్ న్యూస్ నవంబర్ 10:** కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం చేసిన అనంతపురం రూరల్ రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ లను వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తొలి విడత కోటి సంతకాల సేకరణ కు సంబంధించిన పత్రాలను ఆయనకు అందించారు. ఎంతో బాధ్యతగా ప్రజలలో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి విజయవంతం చేయడం చాలా గర్వకారణం అని ఆయన కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయాలని చూస్తోందన్నారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించడం లో అనంతపురం జిల్లా లోనూ అనంతపురం అర్బన్ లో ఉన్న వారు తమ బాధ్యతగా విజయవంతం చేస్తున్నారని తెలిపారు. వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి కార్యాలయం నందు ప్రజల దగ్గర కోటి సంతకాల సేకరణ మొదటి లిస్టును జిల్లా అధ్యక్షులు వారికి అందజేసిన ఎంపీటీసీ మహబూబ్ బీ మరియు రుద్రంపేట నాయకులు కార్యకర్తలు. జిల్లా అధ్యక్షులు రుద్రంపేట నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా అందరికీ అభినందించారు ఈ కార్యక్రమంలో రుద్రంపేట నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, వెంకట్రాముడు, నాగరాజు, లక్ష్మీనారాయణ, కాజా, షేక్ షా వలి, షాషావలి, కృష్ణవేణి, అక్కమ్మ, జయమ్మ, నాగమణి, ఆరిఫా, సిమ్మి, హసీనా, సాదిక్, పాల్గొన్నారు.



# గీత, దీప్తి లకు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఈనెల ఆరవ తేదీ నుండి 8వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన అంతరిక్ష శాస్త్రం – ప్రపంచ అధ్యయన అవకాశం అనే కార్యశాలకు మన ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ మరియు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష వారు రాష్ట్రానికి చెందిన ప్రతి జిల్లా నుండి ఎంపిక చేసిన ఇద్దరు విద్యార్థులు చొప్పున మొత్తం 52 మంది విద్యార్థులకు పాల్గొనే అవకాశం కల్పించింది. వీరిని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర సర్వ శిక్ష ప్రతినిధులు, ఎంపిక చేసుకున్న ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో విజయవాడ నుండి ఢిల్లీకి విమాన ప్రయాణం ద్వారా ఈనెల 5వ తేదీన పంపారు. ఈ కార్యశాలకు అనంతపురం జిల్లా నుండి కనేకల్ మండలం హనకనహాల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న పుట్టారు గీతారెడ్డి, రాయదుర్గం మండలం, రాయదుర్గం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సాయి శ్రీ, దీప్తి పాల్గొన్న విషయం విదితమే. ఈ కార్యశాలను పూర్తి చేసుకొని పదవ తేదీన అనంతపురం చేరుకున్న ఈ చిన్నారులు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద చిన్నారులతో ఢిల్లీ అంతరిక్ష కార్యశాల పర్యటన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఇండో రష్యా అంతరిక్ష సహకారం అనే అంశం మీద నిర్వహించిన పోస్టర్ పెయింటింగ్ విభాగంలో జాతీయస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన హనకనహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పుట్టారు గీతారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో జిల్లాకు ఆంధ్రప్రదేశ్ కు పేరు తెచ్చే విధంగా మరెన్నో విజయాలు సాధించాలని ఈ ఇద్దరి విద్యార్థినులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్వ శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజ, ఇన్చార్జ్ డిఈఓ మల్లారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి బాల మురళి, కనేకల్ మండల విద్యాధికారి భవాని శంకర్, హెడ్మాస్టర్లు వేణుగోపాల్ జయప్రదగార్లు గీతారెడ్డి మార్గదర్శక ఉపాధ్యాయులు మేడాప్రసాద్, సర్వ శిక్ష కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి చంద్రశేఖర్, సైన్సు ఉపాధ్యాయులు చంద్రమునయ్య, గంగాభవాని, విద్యార్థిని దీప్తి తండ్రి రాజేష్ పాల్గొన్నారు.





## పది పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సహాయ కమిషనర్ లాజరు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రానున్న పదవ తరగ తి పరీక్షల నిర్వహించే కేంద్రాలను సోమ వారం సత్యసాయి జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ లాజర్ పరిశీలించారు. పరీక్షా సమయంలో విద్యార్థులకు అవస రమైన తాగునీరు, వైద్య సాయం, ప్రశాం త వాతావరణ కల్పనకు తీసుకోవా ల్సిన చర్యల గురించి ఉపాధ్యాయులకు సూచించారు. అనం తరం తరగతి గదులను వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థు లతో మాట్లాడుతూ ఎటువంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు హాజరైన మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని, ఉన్న కొద్ది పాటి సమయంలో పాఠ్యాంశాలను మననం చేసుకోవా లని, ఇటువంటి ఒత్తిడి, ఇబ్బందులకు గురికాకుండా పరీక్ష సమయానికి అవస రమైన వస్తువులను తెచ్చుకోవాలని సూచించారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెరగాలని ఆశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలుర, పాలిక్నోత్న పాఠశా లలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బాలుర ప్రధానోపాధ్యాయులు రాఘవ, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆకతోటపల్లిలో ఎస్కేయూ ఫార్మసీ కాలేజి విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్

### ఆరోగ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన



**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో ఎస్కే యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం సోమవారం మొదటిరోజు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎస్కేయు కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా.జి. సోమశేఖర్ , డైరెక్టర్ పి. వెంకట రమణ , ఆకుతోటపల్లి సర్పంచ్ గురు ప్రసాద్ , ఎంపిపి ప్రిన్సిపాల్ ఇంచార్జి గీత , యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. సత్యసౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ ప్రిన్సిపాల్ డా. సోమశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏడు రోజులు కార్యక్రమాలపై విద్యార్థులకు దిశా నిర్దేశించారు. డైరెక్టర్ పి. వెంకట రమణ ఆకుతోటపల్లి గ్రామస్తులకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు సూచించారు.ఎంపిపి స్కూలు ప్రిన్సిపాల్ ఇంచార్జి గీత మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తులతో మాట్లాడి.. సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే మార్గం ఉంటే తెలియజేయాలన్నారు.ఆకుతోటపల్లి సర్పంచ్ గురు ప్రసాద్ మాట్లాడుతూ వారం రోజులు గ్రామంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి లో ఎస్కేయు విద్యార్థులు భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని సర్పంచ్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి. సత్య సౌమ్య అభినందించారు. ప్రత్యేక శిబిరం మొదటి రోజు సేవా కార్యక్రమం లో భాగంగా ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఉసిరి మొక్కల పంపిణీ చేసి.. ఉసిరి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బి. ఫార్మసీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని 50 మొక్కలను పంపిణీ చేశారు.

## నేడు ప్రమాణ స్వీకార కార్యక్రమం

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి నియోజకవర్గంలోని మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కదిరి శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తెలిపారు. మొదటగా సీనియర్ నాయకులకు సన్మానించడం జరుగుతుందని ఆపై కమిటీల సభ్యులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. సమావేశానికి వచ్చే పార్టీ కుటుంబ సభ్యులందరూ తమ సభ్యత్వ నమోదు కార్డులతో హాజరుకావాలని కోరారు. అనంతరం కార్యకర్తలకు భోజన వసతిని సైతం కల్పించినట్లు వివరించారు.

### తెలుగు భాష, సాహిత్య పరిరక్షణలో

## సి.పి. బ్రౌన్ చేసిన కృషి అమూల్యం

### జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: –** తెలుగు భాష, సాహిత్య పరిరక్షణలో సిపి బ్రౌన్ చేసిన కృషి అమూల్యమని శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సిపి బ్రౌన్ 227 వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సంపాదించిన నిఘంటువులు, తెలుగు వ్యాకరణ గ్రంథాలు నేటికీ మార్గదర్శకాలు అని పేర్కొన్నారు. తెలుగు భాషను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తిని స్మరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, డిఆర్డిఏ పిడి నరసయ్య, వివిధ శాఖల అధికారులు సిపి బ్రౌన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సుదర్శన చక్రం వితరణ



**అనంతపురం, మేజర్ న్యూస్ నవంబర్ 10:** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని లిసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగళూరు రోడ్ లోని శివ బాలయోగి ఆశ్రమానికి ఆశ్రమ అధ్యక్షులు జూటూరు అరవింద్ కార్యదర్శి మల్లికార్జున తదితరులకు అందజేశారు. ఈ సందర్భంగా లిసాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ మాట్లాడుతూ వైష్ణవ సంప్రదాయంలో సుదర్శన చక్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని శ్రీమహావిష్ణువు ఈ సుదర్శన చక్రంతోనే ధర్మసంస్థాపన చేశారని అటువంటి సుదర్శన్ చక్రాన్ని బ్రహ్మోత్సవాలను స్వామివారి విశేష కైకర్యాలలో ఉపయోగిస్తారని, చాతుర్మాస దీక్ష 18 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేవాలయం వారి అభ్యర్థన మేరకు ఈ సుదర్శన చక్రాన్ని అందించమని ఆయన తెలిపారు. ఈ సుదర్శన చక్రానికి దాదాపు 25 వేల రూపాయలు ఖర్చు అయిందని దానిని ఆ మాతృమూర్తి రుక్మిణి గారి ఆర్థిక సాయంతో అందించమని ఆయన తెలిపారు.

## విలేకరిపై దాడిచేసిన వ్యక్తులను అరెస్ట్ చేయాలి

**పరిగి మేజర్ న్యూస్:** చిలమత్తూరు పంచాయతీ జాతీయ రహదారి 544–ఈ నుంచి తుమ్మలకుంట వరకు 45 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రహదారిని నాసిరకంగా నిర్మిస్తున్నారు అని ప్రజాశక్తిలో వార్త ప్రచురించారు అయితే కాంట్రాక్టర్ కుమారుడు హరీష్ అతని అనుచరులు కలిసి ప్రజాశక్తి శంకర్ పై ఆదివారం సాయంత్రం దాడి చేశారు. శంకర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయంపై స్థానికంగా జై భీమ్రావు భారత్ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పరిగి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ తాసిల్దార్ హనుమంతు కి విలేకరిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వినతి పత్రం అందజేశారు అనంతరం జై భీమ్ రావు పార్టీ జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ టీడీపీ పార్టీ నాయకులు ఇలా దాడి చేయడం సిగ్గు చేటు వాస్తవాలను ప్రచురించే పాత్రికేయులకు అండగా జై భీమ్రావు భారత్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో నరసింహులు కదిరప్ప మూర్తి హరిప్రసాద్ పాల్గొన్నారు.



# పనిచేయని ఏసీలు

### ఉక్కపోతతో వైద్యుల ఉక్కిరిబిక్కిరి
### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
### ఆసుపత్రి వ్యవహారం అగమ్యగోచరం




**అనంతపురం, మేజర్ న్యూస్ నవంబర్ 10:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రధాన వైద్య విభాగాలైన ఆపరేషన్ థియేటర్లలో కనీసం ఏసీలు పనిచేయక నెలలు గడుస్తున్న అధికారులు మాత్రం వాటి గురించి కనీసం చర్యలు తీసుకోకపోవడంతో వైద్యులు తప్పని పరిస్థితుల్లో ఉక్కిరిబిక్కిరిగా వైద్య సేవలను అందించాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి కొనసాగుతోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొని ఉన్న సమస్యల గురించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తున్న వారు ఏమాత్రం పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇటీవల పెద్ద సంఖ్యలో ఆపరేషన్ థియేటర్లలో వైద్య సేవలు అందిస్తున్న నేపథ్యంలో గంటల తరబడి వైద్య సేవలు చేస్తున్న నేపథ్యం ఆలోచన లేని అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా తమ తీవ్ర ఇబ్బందుల నేపథ్యంలో వారికి వివరించిన వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో రోగులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వివిధ రోగాల బారిన పడి వస్తున్నారని వారికి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా శస్త్ర చికిత్సల విభాగాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏసీలు పనిచేయక నెలలు గడుస్తున్న అధికారుల తీరు అత్యంత దారుణంగా మారింది. ప్రతిరోజు షర్టు చికిత్సలు చేయాలన్న ఆయా విభాగాలకు సంబంధించి సమన్వయం అవసరమని పెద్ద ఎత్తున వారికి తమ వివరాలను వెల్లడించామని కానీ వారు ఏ మాత్రం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడుతున్నారు. ప్రధాన విభాగమైన పోటీలో నూతనంగా ఏసీలను రిపేర్ చేసినా వాటికి సంబంధించి విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు ఏర్పాటు కావడంతో ఏసీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పని చేయకుండా పోయాయన్నారు. వీటిపై అధికారులకు నివేదికలు అందించిన సంబంధిత వారు వీటికి సంబంధించి లైన్ మార్పు చేయాలని సూచనలు ఇస్తున్నారు అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అధికార యంత్రాంగం కనీసం చర్యలు చేపట్టకపోవడంతో పరిస్థితి రోజురోజుకు మరింత దయనీయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులకు ఏ మాత్రం బాధ్యత లేకుండా పాలన మొత్తం అగమ్య గోచరంగా మారిందన్నారు. ఇలా అయితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మూతపడే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ మొద్దు నిద్రను వీడి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీ ని జయప్రదం చేయండి

### రాష్ట్ర ఎంపీపీ ల సంఘము కార్యదర్శి కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి
### మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి



**కూడేరు మేజర్ న్యూస్:–** ఊరవకొండలో రేపు జరుగు మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీ ని జయప్రదం చేయండి అని రాష్ట్ర ఎంపీపీ ల సంఘము కార్యదర్శి కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పై విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12 వ తేదీన ఉరవకొండ నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించే ర్యాలీ పోస్టర్లను విడుదల చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 17 మెడికల్ కాలేజీలో 8500 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన వైద్య కళాశాలలు ఈరోజు ప్రైవేటీకరణ చేయడం దారుణమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ధనాన్ని వారి ప్రచార ఆర్భాటాలకు వేలకోట్లు వృధా చేస్తుంది. అటువంటిది ఎంతోమంది పేద విద్యార్థులుకి ఉపయోగపడే ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో, సంగమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రామదుర్గం క్రిష్టప్ప నారాయణ పురం సర్పంచ్ హనుమంతరెడ్డి ముద్దలాపురం సర్పంచ్ ధనుంజయ ఇప్పేరు సర్పంచ్ ఓబులేసు మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్ వాలెంటీర్స్ విభాగం జిల్లా అధ్యక్షులు ధనుంజయ వైస్సార్ నాయకులు శంకర్ రెడ్డి బీసీ సెల్ జనరల్ సెక్రటరీ ఓబుళరెడ్డి ఎస్ సి సెల్ జనరల్ సెక్రటరీ గొర్ల సంగప్ప గండి సంగప్ప ఎస్ సి సెల్ అంజి సోషల్ మీడియా అశోక్ కుమార్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉప్పర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ గా మణి ప్రియ నియామకం

**హిందూపురం మేజర్ న్యూస్: –** రాష్ట్ర ఉప్పర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ గా జనసేన పార్టీకి చెందిన ఎస్. సడ్లపల్లి మణి ప్రియ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆవిర్భావం నుండి మణి ప్రియ పార్టీ బలోపేతం కోసం ఎంతగానో కృషి చేస్తూ ముందుకు సాగుతుంది. పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈమె సేవలను గుర్తించి కార్పొరేషన్ డైరెక్టర్గా ఎంపిక చేయడం జరిగింది. తాను పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉప్పర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ గా తనను నియమించడం చాలా సంతోషమని పేర్కొంటూ పవన్ కళ్యాణ్ కు, నియోజకవర్గ పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి



**అనంతపురం, మేజర్ న్యూస్ నవంబర్ 10:** ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు అనంతపురం కలెక్టరేట్ (పీజీ ఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సూపర్నెంట్ "అనిల్" గారిని కలిసి పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుంచి దివ్యాంగులకు సంబంధించి బ్యాక్లాగ్ పోస్టులను ఇంతవరకు మంజూరు చేయలేదు వెంటనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులలో నాలుగు శాతం రిజర్వేషన్ ప్రకారం అన్ని శాఖలలో ఉద్యోగాలను వెంటనే మంజూరు చేయాలి. (లి ఎన్ డి ఎఫ్ డి సి) నేషనల్ దివ్యాంగజన్ ఫెడరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చే రుణాలను వెంటనే మంజూరు చేసి దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధికై తోడ్పాటు అందించాలి. ఇది గత సంవత్సరం నుంచి ఎంతోమంది దివ్యాంగులు లోన్ కోసం అప్లై చేసుకున్నారు కానీ ఇంతవరకు ప్రతి పీజీ ఆర్ఎస్ లో అర్జీలు ఇవ్వడమే కానీ మంజూరు చేసిన పాపాన అయితే పోలేదు. ఆర్ పి డబ్ల్యు డి యాక్ట్ 2016 ప్రకారం 92 సెక్షన్ ను ఉమ్మడి జిల్లాలోని ఎస్పి లకు ఈ సెక్షన్ గురించి పూర్తిగా వివరించి అన్ని స్టేషన్లకు నోటీసులను పంపించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలి తద్వారా వికలాంగులపై కొంచమైనా దాడులను అరికట్టవచ్చు. రెండు జిల్లాల్లోని దివ్యాంగులకు కమిటీ హాల్ ను కట్టించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, నగర కార్యదర్శి షర్ఫునీషా, వికలాంగుల సహాయకుడు సుధాకర్ మరియు జయమ్మ, నాగభూషణం, రుణాల కోసం అప్లై చేసుకున్న ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్ ప్రమాణ స్వీకారం..

### అనంత నుండి భారీగా తరలిన జనసేన నాయకులు మెగా అభిమానులు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా విజయవాడ అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్ లో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంత నుండి జనసేన నాయకులు, మెగా అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలి వెళ్లారు. నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగూర్ మీరా డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్ మాట్లాడుతూ.. తన పై ప్రగాఢ విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమ అధినేత జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సమర్థవంతంగా పనిచేస్తానన్నారు. తనకు ఈ పదివి వచ్చేందుకు ఎంతో సహకారం అందించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వరుణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ జనసేన బలోపేతానికి నూతనోత్సాహంతో పునరంకితమవుతానని హుస్సేన్ ఉద్ఘాటించారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు బాబూరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళి, జనసేన పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శి అంగడి వెంకట చలపతి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాయగూర్ల లక్ష్మి ప్రసాద్, జగదీశ్, చంద్రమౌళి, నగర జనసేన పార్టీ కార్యదర్శి సిద్దు, శేషాద్రి, సంపత్ సాగర్, రవిశేఖర్, ఖాసీం, భార్గవ్, జగన్, షర్ఫోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**పరిగి మేజర్ న్యూస్ :** మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో 11న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పూల రెడ్డప్ప తెలిపారు. ఉదయం 10:30గంటలకు నిర్వహించే సమా వేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, గ్రామ, మండలస్థాయి అధికారులు హాజరుకావాలని ఎంపీడీఓ అన్నారు.

## 12న అనంతలో 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ

### ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభం కానున్న ర్యాలీ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన అనంతపురంలో 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 10.00 గంటలకు నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై టవర్‌క్లాక్, లలిత కళాపరిషత్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగించి ఆర్డీఓకు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**లేపాక్షి మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండల జర్నలిస్ట్ శంకర్ పై శనివారం మధ్యాహ్నం చిలమత్తూరు మండలం టిడిపి సీనియర్ నాయకుడు నాగరాజ్ యాదవ్, అతని కుమారుడు వార్త రాశారని దాడి చేశారు ఈ విషయమై జర్నలిస్ట్ సంఘాల నాయకులు ఆయనపై మండిపడ్డారు లేపాక్షి తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు లేపాక్షి మండల జర్నలిస్టులు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఫిర్యాదు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సుబ్బరాయుడు, అశోక్, శశాంక్, సందీప్, నటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుళ్ళకు వెంటనే శిక్షణ ప్రారంభించాలి

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏఐవైఎఫ్ నాయకులు విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో 2022లో ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ తక్షణమే ప్రారంభించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం కలెక్టరేట్లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ 2022 నవంబరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.తదనంతరం ప్రిలిమినరీ, ఫిజికల్ టెస్టులు, మెయిన్స్, మెడికల్ పరీక్షలు పూర్తి చేసి, తుది ఫలితాలు ప్రకటించారనీ,సుమారు 6,100 మంది యువతులు, యువకులు నియామక ప్రక్రియలో విజయవంతమయ్యారనీ తెలిపారు. పరీక్షలు పూర్తయి నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ శిక్షణ ప్రారంభం కాలేదన్నారు. వేలాది మంది యువత ఆశాభంగానికి, నిరుత్సాహానికి గురవుతున్నారు.పోలీస్ శాఖలో చేరే అవకాశంతో కుటుంబాలు గర్వపడినా, ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, ఆలస్యం కారణంగా వారు తీవ్రమైన మానసిక, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి , జిల్లా ఉపా అధ్యక్షులు కార్యదర్శులు దేవ, ధనుజయ్ తదితరులు పాల్గొన్నారు.



### నవంబర్ 17న

## ఎం ఆర్ పి ఎస్ చలో ఢిల్లీ..

### ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్

**కూడేరు మేజర్ న్యూస్:-** ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చలో ఢిల్లీ కార్యక్రమానికి ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల నవంబర్ 17న చలో ఢిల్లీ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో బయలుదేరుతున్నట్లు విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పై కోర్టులో అందరూ చూస్తుండగానే ఆయనపై జరిగిన దాడిని నివసిస్తూ ఈనెల17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా మండలాలు గ్రామాలు పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు, సోమవారం కూడేరు మండల కేంద్రం యందు ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు రాజు,లక్ష్మన్న, కలగళ్ల ముత్యాలు, పరమేశు వారి ముఖ్య అతిథులుగా హాజరు కాగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు విజయ్, మండల ఉపాధ్యక్షుడు కమ్మూరు రాము అధ్యక్షతన కరపత్రములు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లింగన్న, కలగళ్ల గోపాల్, గణేష్, సంగప్ప .నాగరాజు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తన కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. వైద్యానికి లక్షలాది రూపాయలు ఖర్చు విచ్చించి ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న 14 కుటుంబాలకు రూ. 16,97,554 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.




### నగరంలోని కృష్ణ కళామందిర్ లో ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం

## రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు ప్రెస్ మీట్

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఆర్డిటి క్రీడాప్రాంగణంలో ఏడవ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడా పోటీలు దిగ్విజయంగా పూర్తి చేశాం.క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వచ్చిన జయలక్ష్మి ధన్యవాదాలు ... క్రీడల్లో పాల్గొని రెవెన్యూ ఉద్యోగుల్లో కొత్త ఉస్తాహాన్ని నింపిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మంత్రి సవితమ్మ కు ధన్యవాదాలు..రెవెన్యూ క్రీడా పోటీలకు వచ్చిన ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు..బర్త్ సర్టిఫికెట్ నుంచి రైతు భూపట్టా వరకు రెవెన్యూ ఉద్యోగులతో ప్రజలకు అనుబంధం.రెవిన్యూ శాఖ ఉద్యోగులతో ప్రజలకు ఓ ఎమోషన్ ఉంటుంది.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వద్దు.రెవెన్యూ ఉద్యోగులు పరిష్కరించలేని సమస్యలను పై స్థాయి అధికారులకు ఇవ్వాలి...ఉమ్మడి అనంతపురం జిల్లా లో కలెక్టర్ లకు జాయింట్ కలెక్టర్లకు .. అందరికీ ధన్యవాదాలు తెలిపారు

# మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేసింది జగన్ ప్రభుత్వమే

- కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన కాలేజీలకు కోటి సంతకాల అవసరమా
- టిడిపి క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు

**అనంతపురం, నవంబర్ 10 :** ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను నిర్వీర్యం చేసింది గత జగన్ ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని టిడిపి అర్బన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాసు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిర్మించిన ఐదు మెడికల్ కాలేజీలో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మించారని, ఏ ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి మీరు కేటాయించలేదని తెలియజే శారు. మెడికల్ కాలేజీలకు అవసరమైన నిధులను పక్కదారి పట్టించాలని, రూ.700 కోట్లు పీజీ మెడికల్ సీట్లో కొరకు ఖర్చు చేయకుండా.. దీనివల్ల స్పెషలిస్ట్ డాక్టర్లకు అన్యాయం చేశారన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాకముందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ఐ కోట లేదని, మెడికల్ సీటు పొందిన విద్యార్థి చంద్రబాబు ప్రభుత్వం లో 15000 ఫీజు చెల్లిస్తే సరిపోయేది అన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీవో నెంబర్ 107, 108, 133 విడుదల చేసి వీటి ద్వారా 35% సెల్ఫ్ ఫైనాన్స్ 15% ఎన్నారై కోటగా రిజర్వ్ చేశారన్నారు. దీనివల్ల సెల్ఫ్ ఫైనాన్స్ ఎంబిబిఎస్ సీటుకు రూ.12 లక్షలు, ఎన్ఆర్ఐ సీటుకు రూ.20 లక్షలు ఫీజు నిర్ణయించారని, కన్వీనర్ కోటలో ఉన్న సీటలో 50% ఎంబిబిఎస్ సీట్లను ప్రైవేటీకరించింది జగన్ ప్రభుత్వమేనన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన ప్రైవేటీకన్నా ఏమీ లేదన్నారు. చంద్రబాబు, ఎన్టీఆర్ పాలనలో 28 మెడికల్ కాలేజ్ స్థాపించారని , 1995-2004 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ చొప్పున 19 మెడికల్ కాలేజీలు స్థాపించారని, 2014-2019 మధ్య నవ్యాంధ్రలో 8 మెడికల్ కాలేజీలు స్థాపించారన్నారు. నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, బర్డ్, టాటా క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, అరవింద్ ఐ హాస్పిటల్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఇలాంటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తెలుగుదేశం పార్టీ స్థాపించిందన్నారు. మంగళగిరి ఎయిమ్స్ రూ.1618 కోట్లతో నిర్మించారని, జగన్ ప్రభుత్వం వచ్చాక ఎయిమ్స్ కు కనీసం వాటర్ పైప్ లైన్ కూడా వేయలేదన్నారు. అరకురా నిధులతోనే వైసీపీ ప్రభుత్వం ఐదు మెడికల్ కాలేజీలను కూడా నిర్మించిందని పెద్దగా చేశారు. కరోనా సమయంలో కూడా సమయానికి వైసీపీ ప్రభుత్వం ఆక్సిజన్ సిలిండర్లు అనేకమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. అదే కరోనా సమయంలో కరోనా బాధితులకు మెడిసిన్ అందజేయకుండా.. జే బ్రాండ్ పేర్లతో మద్యాన్ని అమ్మకాలు చేసి దాదాపు 35లక్షల మంది ప్రాణాలతో ఆడుకున్నామన్నారు. హెల్తీ, వెల్తి, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.

# సైబర్ నేరగాళ్లకు 1939 తో చెక్ పడినట్లేనా..

- క్షణాల్లో సైబర్ మోసగాల భరతం పడుతున్న 1930 టోల్ ఫ్రీ నెంబర్
- బ్యాంకు మోసం యూపీఐ చీటింగ్ ఆన్లైన్ స్కాంలకు తక్షణ పరిష్కారం
- ఫ్రాడ్ లైవ్ లోకి రాకముందే యాక్షన్
- బ్యాంకు ఎకౌంటు హ్యాక్ అయిన క్షణంలోనే అకౌంట్ నిలిపివేత
- సైబర్ మోసాలపై దేశవ్యాప్తంగా జెడ్ స్పీడ్ రెస్పాన్స్
- టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** డిజిటల్ యుగంలో నేరం రూపం మారిపోయిన న్యాయం వేగం మాత్రం 1930 రూపంలో మరింత వేగవంతమైంది. బ్యాంకింగ్ లావాదేవీలు యూపీఐ చెల్లింపులు ఆన్లైన్ ట్రేడింగ్ లేదా సోషల్ మీడియా స్కాములు ఎలాంటి మోసం జరిగినా ప్రజలు వెంటనే ఆధారపడే టోల్ ఫ్రీ నెంబర్ ఇప్పుడు 1930. చెన్నాల స్పందించే ఈ సర్వీస్ ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మందికి సైబర్ మోసాల నుంచి రక్షణ లభిస్తోంది సైబర్ నేరగాళ్లు ఎంత కొత్త పద్ధతులు ప్రయత్నించిన 1930 అజాతశత్రువుల వారి యత్నాలను నిర్వహిస్తోంది. బాధితుడు కాల్ చేసిన వెంటనే ఫైనాన్షియల్ ఫ్రాడ్ ట్రాకింగ్ సిస్టం ద్వారా బ్యాంకులు పేమెంట్ గేట్ వేలు సైబర్ పోలీసు విభాగాలు ఒకేసారి చురుకుగా కదులుతాయి నిమిషాల్లోనే అకౌంట్జ్ ఫ్రీజ్ చేయడం ట్రాన్సాక్షన్లు స్టాప్ చేయడం జరుగుతుంది. ప్రజల అవగాహనతో పాటు సాంకేతిక సమన్వయమే 1930 విజయానికి కీలకం ఒక ఫోన్ కాల్ తోనే దేశవ్యాప్తంగా ఉన్న సైబర్ రెస్పాన్సి సెంటర్లు యాక్టివ్ అవడం ప్రతి కేసు పై స్పీడ్ యాక్షన్ ప్రారంభం అవడం ఇది సైబర్ సెక్యూరిటీ రంగంలో ఒక విప్లవాత్మమైన అడుగు.

### మోసం జరిగిన వెంటనే ఎలా పనిచేస్తుందంటే..

సైబర్ మోసం జరిగినప్పుడు ప్రతి సెకండ్ విలువైనది బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బు మళ్ళీ మోసగాడి చేతిలోకి వెళ్లిపోక ముందే ఆపడం. అదే 1930 ఫస్ట్ రెస్పాన్స్ ఇష్టం ప్రధాన లక్ష్యం. బాధితుడు 1930 కి కాల్ చేసిన వెంటనే సెంట్రల్ హెల్ప్ లైన్ సిస్టంలోని ఆపరేటర్ అతని వివరాలను రికార్డు చేస్తాడు పేరు మొబైల్ నెంబర్ ట్రాన్సాక్షన్ ఐడి బ్యాంకు పేరు టైం స్టాంపు మొదలైనవన్నీ ఆ తర్వాత కేవలం నిమిషాల వ్యవధిలోనే సంబంధిత బ్యాంకు లేదా పేమెంట్ గేట్ వే మోడల్ అధికారులకు అలర్ట్ పంపి ట్రాన్సాక్షన్ ఫ్లీజ్ చేయించే చర్య మొదలు పెడతారు ఈ విధంగా ద్వారా గోల్డెన్ ఆఫర్ లో ఫోన్ చేసిన బాధితుడు తన నష్టాన్ని గణనీయంగా తగ్గించుకోగలరు. యూపీఐ డెబిట్ కార్డు క్రెడిట్ కార్డు లేదా ఆన్లైన్ బ్యాంకింగ్ ఏ రూపంలో మోసం జరిగినా ఈ వ్యవస్థ తక్షణమే సోర్స్ టు ట్రాన్సిట్ స్థాయిలో ఫ్రాడ్ రివర్స్ లేదా ఓల్డ్ ఆపరేషన్ ప్రారంభిస్తుంది అంటే 1930 కేవలం ఫిర్యాదును స్వీకరించే లైన్ మాత్రమే కాదు సైబర్ యాక్షన్ మొదటి బుల్లెట్ మోసగాడి అకౌంట్ పై ఫ్రీజ్ అలర్ట్ పెట్టే వేగవంతమైన యంత్రాంగం కూడా.

### సాంకేతిక అన్వేషణతో కలిసిన సమన్వయ చర్యలు.....

సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫిర్యాదు నమోదు అయిన తర్వాత ఆ వివరాలు జాతీయ సైబర్ నివేదిక వ్యవస్థ (నేషనల్ సెంటర్) లోకి చేరతాయి అక్కడ నుంచి సంబంధిత రాష్ట్ర సైబర్ విభాగం లేదా నగర సైబర్ పోలీసు శాఖకు కేసు పంపబడుతుంది తదుపరి దశలో ప్రత్యేక సాంకేతిక బృందాలు మోసం జరిగిన మార్గాన్ని వెతకడం ప్రారంభిస్తాయి. కంప్యూటర్ గుర్తించి సంఖ్యలు (ఐపి అడ్రస్సులు) మొబైల్ పరికర సంఖ్యలు సిమ్ వివరాలు బ్యాంకు లావాదేవీలు మార్గాలు డిజిటల్ చరిత్ర ఇవన్నీ సాంకేతిక ఆధారాలతో విశ్లేషిస్తారు. మోసగాడి పరికరాల లోకేషన్ వాడిన యాప్స్ డిజిటల్ చెల్లింపుల చరిత్ర మొదలైనవి తెలుసుకోవడం ద్వారా పోలీసులు మూలం వరకు వెంబడించి నేరస్తుడిని గుర్తించే ప్రయత్నం చేస్తారు ఈ మొత్తం ప్రక్రియలో 1930 కేంద్ర వ్యవస్థ సమన్వయ కేంద్రంగా పనిచేస్తుంది దేశంలోని అన్ని రాష్ట్ర సైబర్ సెల్లులు బ్యాంకులు చెల్లింపు సేవా సంస్థలతో కలిసి సమాచారాన్ని పంచుకుంటూ చర్యలు వేగవంతం చేస్తుంది.

### వివిధ రకాల మోసాలకు పరిష్కారం....

1930 హెల్ప్ లైన్ ద్వారా ప్రతి రకమైన సైబర్ మోసానికి ఒకే తలుపు పరిష్కారం లభిస్తోంది. బ్యాంకు అకౌంట్లో జరిగే డబ్బు మోసాలు యూపీఐ చీటింగులు ఆన్లైన్ షాపింగ్ స్కాములు ఫేక్ లింక్ ద్వారా డబ్బు దోచుకునే ప్రయత్నాలు సోషల్ మీడియాలో జరిగే మోసాలు అన్నిటిని ఈ సర్వీసు ఒకే వేదికపై స్వీకరించి తక్షణ చర్య ప్రారంభిస్తుంది. ఫిర్యాదు వచ్చిన వెంటనే ఆ ట్రాన్సాక్షన్ వివరాలను సాంకేతిక బృందం గుర్తించి అకౌంట్ ఫీజు చేయడం డబ్బు లావాదేవీలను అడ్డుకోవడం మరియు సంబంధిత బ్యాంకు పేమెంట్ గేట్ వేలు సైబర్ పోలీసు స్టేషన్లో సమన్వయం చేసుకోవడం జరుగుతుంది అదేవిధంగా లింకు మోసాలు సోషల్ మీడియాలో ఫేక్ ప్రొఫైల్ క్రిప్టో కరెన్సీ చీటింగ్ జాబ్ ఆఫర్ ఫ్రాడ్స్ లక్కీ డ్రా స్కామ్ లు ఓటిపి దొంగతనాలు ఆన్లైన్ డేటింగ్ మోసాలు ట్రావెల్ లేదా రీచార్జ్ ఫ్రాడ్ వంటి విభిన్న రూపాల్లో జరుగుతున్న సైబర్ నేరాలన్నింటిపై ఇది స్పందిస్తుంది.

### ప్రతి రాష్ట్ర పోలీసు వ్యవస్థతో అనుసంధానం..

1930 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ప్రత్యేకత ఏమిటంటే ఇది దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల సైబర్ క్రైమ్ యూనిట్లతో నేరుగా అనుసంధానమై ఉంటుంది ఒక ఫిర్యాదు వచ్చిన క్షణాల్లోనే అది దానికి సంబంధించిన రాష్ట్ర సైబర్ క్రైమ్ పోర్టర్ లోకి ఫార్వర్డ్ అవుతుంది. అక్కడ నుంచి లోకల్ పోలీస్ యాక్షన్ టీమ్స్ వెంటనే స్పందించి చర్యలు మొదలుపెడతాయి. ఈ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న పోలీస్ నెట్వర్క్ ఒకే ప్లాట్ఫామ్ పై పని చేస్తుంది. ఒక ఫ్రాడ్ ముంబై లో ప్రారంభమై డబ్బు హైదరాబాద్ అకౌంటు ట్రాన్స్ఫర్ అయిన ఆ రెండు రాష్ట్రాల సైబర్ పోలీసు బృందాలు తక్షణ సమన్వయంతో ఫాలో ఆఫ్ చేసి అకౌంటును ఫ్రీజ్ చేయగలుగుతున్నాయి. ఇది 1930 ని సెంట్రల్ మోడల్ సిస్టం గా నిలబెడుతోంది ప్రతి రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగం హెల్ప్ లైన్ నుంచి వచ్చే అలర్ట్ మీదే పని ప్రారంభిస్తుంది. తద్వారా కేసులు దేశవ్యాప్తంగా చురుకుగా పరిష్కారం అవుతాయి.

### బాధితుడికే ట్రాకింగ్ సౌకర్యం.....

సైబర్ నేరానికి గురైన వారు 1930 హెల్ప్ లైన్ లో ఫిర్యాదు చేసిన తర్వాత తమ ఫిర్యాదు స్థితి ఎక్కడ ఉందో తెలుసుకునే అవకాశం కల్పించబడింది ఫిర్యాదు నమోదు అయిన వెంటనే బాధితుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇస్తారు ఈ సంఖ్య ద్వారా ఆయన తన కేసు పురోగతిని సైబర్ క్రైమ్ అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా లేదా సందేశం రూపంలో తెలుసుకోవచ్చు. ఈ సదుపాయం వల్ల ఫిర్యాదు ఎప్పుడు నమోదు అయింది ఏ పోలీసు విభాగం పరిశీలనలో ఉంది కేసు ఏ దశలో ఉందో స్పష్టంగా తెలుస్తుంది ఈ విధంగా 1930 సేవా బాధితులకు న్యాయం జరిగే దిశగా నడుస్తున్న ప్రతి అడుగు స్పష్టంగా చూపిస్తుంది. బాధితుడికి నమ్మకం భరోసా కలిగించే ఈ వ్యవస్థ సాధారణ కాల్ సెంటర్ కాకుండా పాద దర్శకంగా పనిచేసే సైబర్ సహాయక కేంద్రంగా మారింది. మోసం జరిగిన తర్వాత కూడా నిరాశ చెందకుండా తన ఫిర్యాదు ఎక్కడ ఉందో తెలుసుకునే అవకాశం ఇవ్వడం 1930 ప్రత్యేకతగా నిలుస్తోంది.

### 24 గంటలు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్....

సైబర్ మోసాలు సమయాన్ని ఎంచుకోవు ఉదయం కావచ్చు అర్ధరాత్రి కావచ్చు ఒక నిమిషం ఆలస్యం కూడా పెద్ద నష్టం తెచ్చే అవకాశం ఉంది అలాంటి అత్యవసర సమయంలో ప్రజలకు వెంటనే సహాయం అందించేందుకు 1930 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ రోజుకి 24 గంటలు వారంలో ఏడు రోజులు నిరంతరం పనిచేస్తుంది బాధితుడు ఫోన్ చేస్తే కాల్ నేరుగా నేషనల్ సైబర్ క్రైమ్ ఎల్ప్ సెంటర్కు చేరుతుంది అక్కడ సిచ్చిన పొందిన ఆపరేటర్లు తక్షణం స్పందించి మోసం వివరాలు రికార్డు చేస్తారు అవసరమైతే సంబంధిత బ్యాంకులకు పేమెంట్ గేటు వేలకు లేదా సైబర్ పోలీసులకు సమాచారం పంపి తక్షణ చర్య తీసుకోవడాన్నీ ప్రారంభిస్తారు. ఈ సేవ పూర్తిగా టోల్ ఫ్రీ (ఉచిత) కాబట్టి ఎవరికైనా అందుబాటులో ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి మెట్రో నగరాల వరకు అందరూ సులభంగా కాల్ చేయవచ్చు భాష అడ్డంకులు లేకుండా సహాయం అందించేందుకు తెలుగు సహా అనేక ప్రాంతీయ భాషల్లో కూడా ఆపరేటర్లు అందుబాటులో ఉంటారు.

### 1930 టోల్ ఫ్రీ నెంబర్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి....

సైబర్ నేరాలు జనాల్లో అడుగుతున్న వాటికి ప్రతి చర్య కూడా ఇప్పుడు క్షణాల్లోనే సాధ్యమవుతోంది బ్యాంకు మోసం యూపీఐ చీటింగ్ ఆన్లైన్ ఫ్రాడ్ ఏదైనా జరిగినా వెంటనే 1930కి కాల్ చేయండి. ఈ నెంబర్ పై ఫిర్యాదు చేసిన క్షణం నుంచే దేశవ్యాప్తంగా ఉన్న సైబర్ బృందాలు పనిచేస్తాయి 1930. హెల్ప్ లైన్ సెంటర్ నుంచి నేరుగా సంబంధిత బ్యాంకులకు చెల్లింపు సంస్థలకు రాష్ట్ర సైబర్ పోలీసులకు అలర్టు వెళుతుంది డబ్బు మరింతగా మారకముందే లావాదేవీని నిలిపివేసే అవకాశం ఉంటుంది మోసం జరిగితే భయపడకండి 1930 నెంబర్ నే మీ మొదటి రచనగా భావించండి ఇది కేవలం ఒక నంబరు కాదు సైబర్ యుద్ధంలో మనకు ఉన్న శక్తివంతమైన కవచం. వేగవంతమైంది. బ్యాంకింగ్ లావాదేవీలు యూపీఐ చెల్లింపులు ఆన్లైన్ ట్రేడింగ్ లేదా సోషల్ మీడియా స్కాములు ఎలాంటి మోసం జరిగినా ప్రజలు వెంటనే ఆధారపడే టోల్ ఫ్రీ నెంబర్ ఇప్పుడు 1930. క్షణాల్లో స్పందించే ఈ సర్వీస్ ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మందికి సైబర్ మోసాల నుంచి రక్షణ లభిస్తోంది. సైబర్ నేరగాళ్లు ఎంత కొత్త పద్ధతులు ప్రయత్నించిన 1930 అజాతశత్రువులా వారి యత్నాలను నిలువరిస్తోంది. బాధితుడు కాల్ చేసిన వెంటనే ఫైనాన్షియల్ ఫ్రాడ్ ట్రాకింగ్ సిస్టం ద్వారా బ్యాంకులు పేమెంట్ గేట్ వేలు సైబర్ పోలీసు విభాగాలు ఒకేసారి చురుకుగా కదులుతాయి. నిమిషాల్లోనే అకౌంట్జ్ ఫ్రీజ్ చేయడం ట్రాన్సాక్షన్లు స్టాప్ చేయడం జరుగుతుంది. ప్రజల అవగాహనతో పాటు సాంకేతిక సమన్వయమే 1930 విజయానికి కీలకం. ఒక ఫోన్ కాల్ తోనే దేశవ్యాప్తంగా ఉన్న సైబర్ రెస్పాన్సి సెంటర్లు యాక్టివ్ అవడం ప్రతి కేసు పై స్పీడ్ యాక్షన్ ప్రారంభం అవడం ఇది సైబర్ సెక్యూరిటీ రంగంలో ఒక విప్లవాత్మమైన అడుగుగా చెప్పవచ్చు.

## మహాబలేశ్వర స్వామికి రుద్ర.. క్షీరాభిషేకం..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో శ్రీ మహాబలేశ్వర స్వామికి రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, అష్టోత్తర శతనామావళి అలంకరణ పూజ అర్చకులు పుబ్బరాజు విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, చంద్రశేఖర్ బాబు రామకృష్ణ అయ్యప్ప స్వామి మాలదారులకు శివమాలదారులకు దాదాపు 200 మంది స్వాములకు ప్రసాద వినియోగం చేశారు.